PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 08-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 97 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా లోక్‌సభలో బిల్లు



- డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకువచ్చారు.
- ఇది డీప్‌ఫేక్ కంటెంట్ కట్టడికి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించే ప్రైవేట్ మెంబర్ బిల్లు.
- శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

## అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి



- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్.. డిసెంబర్ 10 నుంచి చర్చలు





దిల్లీ: భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు డిసెంబర్ 10 నుంచి ప్రారంభం కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై దృష్టి సారించనున్నారు.దిల్లీలో జరగబోయే ఈ చర్చలకు యూఎస్ తరఫున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విట్జర్ పాల్గొననున్నారు. భారత ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అగ్రరాజ్య ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. అనంతరం సెప్టెంబరు 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని బృందం అమెరికాకు వెళ్లింది.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం





- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం.

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు
పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు




## విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు



- ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

## గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

- విషప్రచారం చేస్తున్న బిజెపి
- మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

- జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

అమరావతి,డిసెంబం6(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది.

## తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్షిస్తాం
- 8న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



# రెండేళ్ల పాలనలో పాలమూరు జిల్లాలకు భారీ నిధుల వరద

అప్‌గ్రేడ్ వంటి ప్రాజెక్టులు కలిసి ఒక్కరోజే వెయ్యి కోట్ల మించిన ఆమోదాలు పొందాయి. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే, వనపర్తికి రూ.1,457 కోట్లు, కల్వకుర్తికి రూ.1,176 కోట్లు, మక్తల్‌కు రూ.1,038 కోట్లు, మహబూబ్‌నగర్‌కు రూ.1,500 కోట్ల వరకు నిధులు వచ్చాయి. దేవరకద్ర, జడ్చర్ల, నారాయణపేట, కొల్లాపూర్, అచ్చంపేటకు కూడా గణనీయ నిధులు కేటాయించగా, గద్వాల, అలంపూర్‌కు మాత్రం తక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది. అయితే శంకుస్థాపనలు చేసిన అనేక ప్రాజెక్టులు టెండర్ల దశను దాటి ముందుకు సాగలేదు. ముఖ్యంగా, ప్రతీ నియోజకవర్గానికి మంజూరైన రూ.200 కోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు నిలకడలోనే ఉన్నాయి. మరోవైపు, టీఎంఐడీసీ, యూఐడీసీ కింద పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, ఓపెన్ మరియు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు వేగంగా పూర్తయ్యాయి. కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిన మహబూబ్‌నగర్‌కు రూ.824 కోట్లు, అమృత్ పథకం కింద రూ.226 కోట్లు వచ్చాయి. విద్యా రంగంలో పెద్ద ఎత్తున కొత్త సంస్థలు మంజూరయ్యాయి. పాలమూరు యూనివర్సిటీలో ఇంజినీరింగ్, లా కాలేజీలు, మక్తల్-గద్వాల-నారాయణపేట జిల్లాల్లో మెడికల్ కాలేజీలు అనుమతి పొందాయి. జడ్చర్లలో నవోదయ, వనపర్తిలో కేంద్రీయ పాఠశాలలు మంజూరయ్యాయి. ట్రిపుల్ ఐటీ మహబూబ్‌నగర్‌కు లభించింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో పురోగతి మాత్రం ఆశించినంత లేదు. కొడంగల్ ఎత్తిపోతల మినహా పాలమూరు-రంగారెడ్డి, భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్-తుమ్మిళ్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. గ్రీన్ చానల్ అని ప్రకటించినప్పటికీ నిధుల విడుదలలో జాప్యం ఉంది. మక్తల్‌లో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 800



మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. విద్యుత్ రంగంలో కొత్త సబ్‌స్టేషన్లకు పెద్దగా మంజూరులు వచ్చాయి. జూరాల దిగువ బ్రిడ్జి, కురుమూర్తి స్వామి కొండ ఎలివేటెడ్ ఘాట్ రోడ్ పనులు ప్రస్తుతానికి కొనసాగుతున్నాయి.

# కేటీఆర్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్‌లో కార్మిక సంఘాల పిలుపు

కార్మికులకు తీవ్రంగా నష్టం కలిగించే నిర్ణయమన్నారు. గతంలో రైతు చట్టాలపై జరిగిన ఉద్యమంలాగే లేబర్ కోడ్‌లను కూడా వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగాలన్నారు. కార్మిక శాఖ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ కోడ్‌లు కార్మికులకు మహాభయంకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అవసరమైతే ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపిచ్చారు. ఈఎస్ఐ దవాఖానలలో పరిస్థితి దారుణంగా మారిందని, కార్మికులకు లభించాల్సిన నిధులు, లాభాలు కేటాయింపులో ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఖండించారు. తాను ఈ పోరాటానికి రూ.10 లక్షలు విరాళంగా ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్‌లు ఉద్యోగ భద్రతను పూర్తిగా దెబ్బతీస్తాయని చెప్పారు. ఆరోగ్య కారణాలు చెప్పినా సెలవులు నిరాకరించే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయపరంగా కూడా కోడ్‌లను అడ్డుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. బీఆర్‌టీయూ అధ్యక్షుడు రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఈ కోడ్‌లు పూర్తిగా కార్మికులను దెబ్బతీయడానికి రూపొందించబడ్డాయని, కేంద్రం వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఇక ముందు అన్ని కార్మిక సంఘాలను కలుపుకుంటూ మరింత పెద్ద ఉద్యమాలకు సిద్ధమవుతున్నామన్నారు. మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్‌ల వల్ల ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే కార్మికులకు భద్రత లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. పరిశ్రమలు పెద్ద కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ భవన్‌లో కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.



# ఇండిగో సంక్షోభం.. ఐదో రోజూ ప్రయాణికులకు ఇబ్బందులే

క్షమాపణ చెప్పారు. త్వరలోనే పరిస్థితి సాధారణ దిశగా వెళ్తుందని తెలిపారు. అయితే ప్రయాణికుల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని పౌర విమానయాన శాఖ ఇండిగోపై మరింత ఒత్తిడి తెచ్చింది. విమానాలను రద్దు చేసే పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అన్ని స్లాబ్‌లలో టికెట్ లభ్యతపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఎయిర్‌లైన్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికులకు ఎటువంటి అనుకూలతా చర్యలు చూపకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇతర ఎయిర్‌లైన్స్ అయితే ఈ పరిస్థితిని అవకాశంగా మార్చుకుని భారీగా చార్జీలు పెంచేశాయి. దీనిపై కేంద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 వరకు ధరలను పరిమితం చేసింది. సంక్షోభం ముగిసేవరకు ఇవే రేట్లు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అదనంగా యూడీఎఫ్, పీఎస్ఎఫ్, పన్నులు మాత్రం వేరు.టికెట్లు రద్దయిన ప్రయాణికులకు రీఫండ్‌ను ఆదివారం రాత్రి 8 గంటల్లోగా పూర్తిచేయాలని ఇండిగోకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీనిలో ఆలస్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రయాణికులకు సహాయం చేసేందుకు ప్రత్యేక రీఫండ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించింది. ఇదిలా ఉంటే, విమానాల రద్దుకు నిర్వహణా వైఫల్యమే ప్రధాన కారణమని భావించిన డీజీసీఏ, ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు సహాయంగా రైల్వే శాఖ 84 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. దేశంలోని ప్రధాన నగరాల మధ్య 104 ట్రిప్పులుగా ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అవసరాన్ని బట్టి ప్రత్యేక రైళ్ల సంఖ్యను పెంచే అవకాశముందని రైల్వే శాఖ తెలిపింది. ఇండిగో



మాత్రం పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని, రద్దయిన విమానాల సంఖ్య తగ్గిందని పేర్కొంది. టికెట్ రీఫండ్‌పై ప్రయాణికులు ఆందోళన చెందాల్సి లేదని, పూర్తి రీఫండ్ తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చింది.

## డొనాల్డ్ ట్రంప్‌కు ఫిఫా శాంతి బహుమతి.. తొలి పురస్కారం ఆయనకే!

**ప్రపంచ శాంతికి కృషి చేశారంటూ ప్రశంసించిన ఫిఫా అధ్యక్షుడు**

**2026 వరల్డ్ కప్ డ్రా వేడుకలో పురస్కారం ప్రదానం**

**ఫిఫా కొత్తగా ఏర్పాటు చేసిన తొలి శాంతి బహుమతి ఇదే**

**ఇది తన జీవితంలో గొప్ప గౌరవమన్న డొనాల్డ్ ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన గౌరవం లభించింది. ఫుట్‌బాల్ క్రీడను నియంత్రించే అంతర్జాతీయ సంస్థ ఫిఫా కొత్తగా ఏర్పాటు చేసిన 'శాంతి బహుమతి'ని (పీస్ ప్రైజ్) ఆయన అందుకున్నారు. నిన్న జరిగిన 2026 వరల్డ్ కప్ డ్రా వేడుకలో ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో ఈ పురస్కారాన్ని ట్రంప్‌కు ప్రదానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఐక్యతను ప్రోత్సహించేందుకు ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు ఇన్ఫాంటినో తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్‌కు బంగారు పతకం, ఆయన పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన ట్రోఫీని బహూకరించారు. "ఒక నాయకుడి నుంచి మనం కోరుకునేది ఇదే. ప్రజల గురించి ఆలోచించే నాయకుడు కావాలి. ఇది మీ బహుమతి, మీ శాంతి బహుమతి" అని ఇన్ఫాంటినో ట్రంప్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ పురస్కారం అందుకోవడంపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తన జీవితంలో లభించిన గొప్ప గౌరవాలలో ఒకటని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులతో పాటు, వరల్డ్ కప్ సహ-ఆతిథ్య దేశాలైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గాజాలో కాల్పుల విరమణకు ట్రంప్ చేసిన ప్రయత్నాలకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సిందని ఇన్ఫాంటినో గతంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు లభించింది. ఆసక్తికరంగా, ఆ పురస్కారాన్ని ఆమె ట్రంప్‌కు పాక్షికంగా అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. కరేబియన్‌లో డ్రగ్స్ పడవలపై దాడులు, వలసదారులపై కఠిన వైఖరి వంటి అంశాలపై ట్రంప్ ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ అవార్డు రావడం గమనార్హం.

## హిల్ట్ పాలసీపై స్టేకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ..

**ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం**

**కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు**

**కాలుష్య పరిశ్రమల తరలింపుకే పాలసీ తెచ్చామన్న అడ్వకేట్ జనరల్**

**మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమంటూ పిటిషనర్ల ఆందోళన**



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# బానిస మనస్తత్వం ఇక చెరిపేద్దాం: మోదీ

లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ప్రపంచం సంక్షోభంలో ఉన్నా, భారత్ మాత్రం ధైర్యంగా ముందుకు సాగుతున్న దేశమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా మన ఆర్థిక ప్రయాణం ఆగకపోవడం దేశ బలం అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ వైపు సాగుతున్న ఈ ప్రయాణంలో ఆత్మవిశ్వాసం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఈ కాలంలో అన్ని రంగాల్లో వలసవాదపు ఆలోచనలను వదిలించుకుంటూ స్వశక్తితో ఎదగడం లక్ష్యమని వెల్లడించారు. "అభివృద్ధి చెందిన భారత్" సాధనకు అడ్డంకిగా నిలుస్తున్న బానిస మనస్తత్వం నుంచి పూర్తిగా బయటపడాల్సిన అవసరాన్ని ప్రధాని ప్రాముఖ్యంగా విపులీకరించారు. భారత్‌ను ప్రపంచం 'గ్లోబల్ గ్రోత్ ఇంజిన్'గా గుర్తిస్తున్నా, కొందరు దాన్ని గర్వకారణంగా భావించకపోవడం కూడా బానిస మనస్తత్వం ఫలితమని వ్యాఖ్యానించారు. ఆర్థిక వృద్ధిని మతపరమైన కోణంలో చూడటం సరికాదని, గతంలో తక్కువ వృద్ధి సాధించిన కాలాన్ని మాత్రం విమర్శకులు గుర్తు చేసుకోరని మోదీ చెప్పారు. భారతీయ మానసిక నిర్మాణాన్ని మార్చిన మెకాలే విధానాలకు 2035 నాటికి 200 ఏళ్లు పూర్తవుతాయని, మిగిలిన పదేళ్లలో వలసమనస్తత్వం నుండి పూర్తిగా విముక్తి సాధించాల్సిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక పురోగతిని వివరించిన ఆయనఈ సంవత్సర రెండో త్రైమాసికంలో 8.2% వృద్ధి ఎంత ముఖ్యమో వివరించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధి 3% మాత్రమే ఉన్న వేళ, జీ7 దేశాలు 1.5% వద్ద ఉండగా భారత్ 8.2% వృద్ధి సాధించడం అసాధారణ విజయమని అన్నారు. ఈ సంఖ్యలు కేవలం ఆర్థిక గణాంకాలు కాకుండా, గత దశాబ్దంలో వచ్చిన మౌలిక మార్పులను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.

## మూడో విడతలోనూ భారీగా నామినేషన్లు

89,603 నామినేషన్లను అభ్యర్థులు సమర్పించారు. ఈ గణాంకాలను బట్టి చూస్తే మూడోవిడతలో ఒక్కో సర్పంచ్ స్థానానికి ఆరున్నర మంది పోటీపడుతున్నారు. వార్డుల విషయానికొస్తే పోటీ కొంత తక్కువగా ఉన్నట్టుగా కనిపిస్తోంది. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిశాక పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను అధికారులు గ్రామపంచాయతీల్లోని నోటీస్ బోర్డుల్లో ప్రదర్శిస్తారు. ఈ విడతలోనూ అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 269 సర్పంచ్ పదవులకు ఎన్నికలు నోటిఫై చేయగా 1,962 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇదే జిల్లాలోని 2,206 వార్డులకు 5,606 మంది నామినేషన్లు సమర్పించారు.

**ముగిసిన రెండో విడత నామినేషన్ల ఉపసంహరణ**

ఈ నెల 14న జరగనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 4,332 సర్పంచ్ పదవులకు 28,278 నామినేషన్లు, 38,342 వార్డులకు 93,595 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఉపసంహరణల గడువు ముగిసింది. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాకు సంబంధించి ఇంకా పూర్తిస్పష్టత రాలేదు. ఉపసంహరణలు ముగిశాక ఈ విడతలో ఏకగ్రీవమైన సర్పంచ్ పదవులు, వార్డులకు సంబంధించిన సమీక్ష నిమిత్తం జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) సమయం ఇచ్చింది. ఈ ఉపసంహరణలు ప్రలోభాలు, బెదిరింపులు, ఇతర ఒత్తిళ్లు లేకుండా జరిగాయా లేదా అని నిర్ధారించుకున్న తర్వాతే ఏకగ్రీవాలను ప్రకటించనున్నారు. దీంతో ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల సంఖ్య, వివరాలు ఆదివారమే వెల్లడవుతాయని ఎస్ఈసీ అధికారులు వెల్లడించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు: డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

**ఆర్థిక నేరాల విభాగం పోలీసుల నుంచి పిలుపు**

**కేసులోని ఆర్థిక లావాదేవీలపై వివరణ కోరిన అధికారులు**

**విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తుల దుర్మరణం

**తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం**

**ఐదుగురు ఏపీ భక్తుల మృతి**

**అయ్యప్ప భక్తుల కారును ఢీకొట్టిన మరో కారు**



తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# నిఘా నీడలో 'పల్లె పంచాయతీ

**- జిల్లా సరిహద్దులో ఆరు చెక్‌పోస్టులు**
**- ఆకస్మిక తనిఖీలు చేస్తున్న కలెక్టర్, ఎస్పీ**
**- ఈనెల 31 వరకు పోలీస్ యాక్ట్ అమలు**
**- జిల్లాలో 51 సమస్యాత్మక, 41 అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు**
**- ఇప్పటికే 657 మంది బైండోవర్**
**- పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత**





**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
గ్రామ పంచాయతీ ఎన్నికల కోంం అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పోలీసు నిఘా నీడలో ఎన్నికలు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాల్లో 260 గ్రామాల్లో ఇప్పటివరకు కొన్ని పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల పోరును ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో మూడు విడతల్లో జరిగే ఎన్నికల్లో తొలి విడతలో రుద్రంగి, చందుర్తి, వేములవాడ, వేములవాడ రూరల్, కోనరావుపేట, మండలాలు ఉండగా, రెండో విడత లో బోయిన్‌పల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి, మూడో విడతలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లోని గ్రామాలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు ప్రచారంలో కుస్తీ పడుతున్నారు. రెండో విడత నామినేషన్‌లో ఉపసంహరణ శనివారం పూర్తికానుంది. మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ 9వ తేదీ వరకు గడువు ఉంది. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలు కాగా ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం, ఎన్నికల ప్రచారం నుంచి పోలింగ్ వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ప్రక్రియ ముగిసే విధంగా పోలీస్ యంత్రాంగం నిరంతరంగా నిఘా పెట్టింది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**అక్రమాలకు చెక్ పెట్టే దిశగా చర్యలు**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో అక్రమాలకు చెక్ పెట్టే విధంగా జిల్లా సరిహద్దుల్లో ప్రధానంగా ఆరు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ల, గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజి, వేములవాడ రూరల్ మండలం పాజిల్‌నగర్, బోయినపల్లి మండలం నర్సింగాపూర్, రుద్రంగి మండలం మానాల క్రాస్ రోడ్, ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. చెక్ పోస్టుల వద్ద జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద స్టాటిక్, సర్వైలెన్సు బృందాలు, వీడియోగ్రాఫర్ ద్వారా నిరంతరం తనిఖీలను రికార్డ్ చేస్తున్నారు. రెండు షిఫ్టుల్లో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.

**సమస్యాత్మక గ్రామాలపై పటిష్ట నిఘా**
సిరిసిల్ల జిల్లాలో 12 మండలాల్లో 51 సమస్యాత్మక ప్రాంతాలుగా 49 సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించారు. సమస్యాత్మక గ్రామాల్లో గతంలో జరిగిన పార్లమెంట్, శాసనసభ, స్థానిక ఎన్నికల్లో జరిగిన ఘర్షణలు, సంఘటనలు రాజకీయ ఘర్షణలు అధ్యయనం చేసి ప్రస్తుతం తీసుకోవలసిన చర్యలపై దృష్టి పెట్టారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక భద్రతా చర్యలను తీసుకుంటున్నారు అవసరాన్ని బట్టి అదనపు బలగాలను సైతం వినియోగించే విధంగా దృష్టి పెట్టారు. ఇప్పటికే జిల్లాలో డిసెంబరు 31 వరకు పోలీస్ యాక్ట్ అమల్లోకి తెచ్చారు. ఇప్పటివరకు 659 మందిని బైండోవర్ చేశారు. ముందస్తుగానే 18 లైసెన్స్ తుపాకులను ఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించే విధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**నగదు, మద్యం నిలువలపై నజర్**
పంచాయతీ ఎన్నికల్లో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసే విధంగా అధికారులు దృష్టి సారించారు. సర్పంచ్, వార్డు సభ్యులు తమ గెలుపు కోసం ప్రధానంగా డబ్బులు, మద్యం వినియోగించడం సర్వసాధారణం. పోలీస్ యంత్రాంగం నగదు తరలింపు, మద్యం నిలవాలపై దృష్టి పెట్టారు జిల్లాలో ఇప్పటికే 209 లీటర్ల స్వాధీనం చేసుకున్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపె అధికారులు నిరంతురం పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థుల ఖర్చుకు పరిమితిని ఎన్నికల కమిషన్ విధించింది. ఐదు వేల జనాభాలోపు గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థి రూ1.50 లక్షలు, వార్డు సభ్యుడు రూ 30వేలు, 5 లక్షలపైగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ 2.50 లక్షలు, వార్డు సభ్యుడు రూ 50 వేలు ఖర్చు పరిమితి ఉంది. ఎన్నికల సామగ్రికి లెక్క ఉంది. ఎన్నికల బరిలో ప్రచారానికి ఉపయోగించే సామగ్రికి లెక్క ఉంది. 76 రకాల సామగ్రికి రేట్లు ఎన్నికల సంఘం నిర్ణయించింది. రోజుకు లౌడ్ స్పీకర్ అద్దె 100 వాట్స్ రూ 500, వాట్స్ 200కు రూ 1300, డీజేకు రూ 2 వేలు, ఎల్ఈడీ స్క్రీన్‌కు సైజ్‌ని బట్టి ఒకరోజు కిరాయి రూ 5 వేలు నుంచి 12 వేలు, వాహనంపై ఎల్ఈడీ అమర్చితే రూ 8 వేలు నుంచి 20 వేల వరకు చార్జిలు నిర్లయించారు. వీడియోగ్రాఫర్ కెమెరాతో కలిపి నెలకు రూ 22050, డ్రోన్ కెమెరాకు ఒక రోజు రూ3500, అడియో క్యాసెట్ రికార్డు రూ 2500,ఆటోతో రూ 3 వేలు నలుగురైదుగురు కూర్చునే వేదిక రోజుకు రూ 150 నుంచి రూ 2800 వరకు ఉంది. క్లాత్ బ్యానర్లు ఫీట్లలో సైజ్‌ను బట్టి రూ 9 నుంచి రూ 13 వరకు, ఫ్లెక్సీ బ్యానర్లు స్కైర్‌ఫీట్ రూ 7, హోర్డింగ్ ఫ్లెక్సీ రూ5 వేల నుంచి రూ 6వేల వరకు ధర నిర్ణయించారు. ఒక బ్యాడ్జీ రేటు రూ 10, పోస్టర్లలో మల్టీకలర్ సంఖ్యను బట్టి రూ 8500 నుంచి 75 వేలు, పూల దండ చిన్నది రూ 50, కలర్ పేపర్లతో రూ 150, పూలతో రూ 400, కరపత్రాలు ఒకటి రూపాయి, శాలువ రూ 50, ప్లకార్డులు రూ 25, జెండాలు రూ 5 నుంచి రూ 18 వరకు, డ్రైవర్‌తో కలిపి కారు, జీపు, టెంపో, ట్రక్, వాహనాల అద్దె రూ 2500, ఇన్నోవా, సూమో రూ 3500, కారు రూ 2 వేలు, మూడు చక్రాల వాహనం రూ850, డీసీఎం వ్యాన్ రూ 3వేలు, మినీ బస్ 25సీట్ల పరిమితి రూ4500, టాటాఏస్ వాహనం రోజుకు రూ 1600, బోలెరో రూ 3000, డీలక్స్ రూ 2200, సాధారణ గది రూ 1200, ఏసీ ఫంక్షన్ హాల్ కుర్చీలతో అర్బన్‌లో రూ 15 వేలు, రూరల్‌లో ఏసీ ఫంక్షన్ హాల్ రూ 10 వేలు, అర్బన్‌లో ఏసీ లేని ఫంక్షన్ హాల్ రూ 8 వేలు, రూరల్‌లో ఏసీ లేని ఫంక్షన్ హాల్ రూ 10 వేలు, టెంట్ బట్టిరూ800, సైడ్‌వాల్స్ రూ 30, కార్పెట్లు రెడ్ రూ 350,పెద్ద సైజ్ గ్రీన్ రూ 600 నిర్ణయించారు. లస్సీ, సాఫ్ట్ డ్రింక్ ఒకటి రూ 10, వాటర్ ప్యాకెట్ ఒక రూపాయి, వాటర్ బాటిల్ రూ 20, వాటర్ క్యాన్ 20లీటర్లు రూ10, టీ రూ 5, కాఫీ రూ 10, బ్రేక్‌ఫాస్ట్ రూ 35, వెజిటేబుల్ ప్లేట్ భోజనం రూ 50, నాన్‌వెజిటేబుల్ ప్లేట్ రూ 100, చికెన్ బిర్యానీ రూ 100, మటన్ బిర్యానీ రూ 120, పెద్ద సమోసా ఒకటి రూ 6, చిన్న సమోసా రూ 2, ప్లేట్ మిర్చి, బజ్జీ, పకోడి రూ 20, లెమన్ బియ్యం ప్లేట్ రూ 40 ధరలను నిర్ణయించారు.

# గ్రామ సింహాసనం కాదు... బాధ్యతల కిరీటం!

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ఎన్నికల నగారా మోగింది. పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. వీధి వీధినా ప్రచారాలు, వాగ్దానాల పర్వం మొదలైంది. అయితే, ఈ హడావుడిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒక్క క్షణం ఆగి ఆలోచించాల్సిన సమయం ఇది. మీరు పోటీ పడుతున్నది కేవలం ఒక 'పదవి' కోసం మాత్రమేనా? లేక గ్రామాన్ని 'ప్రగతి పథం'లో నడిపించే బాధ్యత కోసమా?

1. సర్పంచ్ అంటే పాలకుడు కాదు, సేవకుడు:
గెలిచిన తర్వాత కుర్చీలో కూర్చునే వ్యక్తిగా కాకుండా, ప్రజల కష్టాల్లో నిలబడే వ్యక్తిగా మిమ్మల్ని మీరు చూసుకోండి. ఐదేళ్లు అధికారం చెలాయించడం గొప్ప కాదు, దశాబ్దాల పాటు ప్రజలు చెప్పుకునేలా అభివృద్ధి చేయడం గొప్ప.

2. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి:
ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి. గెలిచిన మరుక్షణం నుండి మీరు ఆ గ్రామానికి ప్రథము పౌరుడు మీకు ఓటు వేసిన వారికే కాదు, వేయని వారికి కూడా మీరే సర్పంచ్. పక్షపాతం లేని పాలన అందించడమే నిజమైన నాయకత్వ లక్షణం.

3. మీ ఎజెండాలో ఉండాల్సినవి ఇవే:
కేవలం రోడ్లు, డ్రైనేజీలు మాత్రమే అభివృద్ధి కాదు. ఒక 'ఆదర్శ గ్రామం'గా తీర్చిదిద్దాలంటే ఈ అంశాలపై దృష్టి పెట్టండి:
విద్య వైద్యం: గ్రామంలోని పాఠశాలలు బాగున్నాయా? అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందా? పేదలకు ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందా? అని గమనించండి.
స్వచ్ఛత పచ్చదనం: చెత్త లేని వీధులు, పచ్చని చెట్లతో కళకళలాడే ఊరు అందరి కల. దానిని సాకారం చేసే బాధ్యత మీదే.
గ్రామంలోని యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, వారికి క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వైపు మళ్ళించేలా ప్రణాళికలు రూపొందించండి.
పారదర్శకత: నిధుల వినియోగంలో, పథకాల అమలులో పారదర్శకత పాటించండి. గ్రామ సభలను మొక్కుబడికి కాకుండా, అర్థవంతంగా నిర్వహించండి.
"నిజమైన నాయకుడు తదుపరి ఎన్నికల గురించి ఆలోచించడు, తదుపరి తరం గురించి ఆలోచిస్తాడు."

4. ఓటును కొనకండి - నమ్మకాన్ని గెలవండి:
డబ్బు, మద్యం పంచి గెలిచే గెలుపు తాత్కాలికం. ప్రజల మనసు గెలిచి, వారి నమ్మకాన్ని పొందితే వచ్చే గెలుపు శాశ్వతం. మీరు పంచాల్సింది డబ్బు కాదు.. భరోసా! మీరు ఇవ్వాల్సింది మందు కాదు.. మంచి నీరు! మీ గ్రామం మీ చేతిలో ఉంది. దానిని ఒక స్వర్ణ గ్రామంగా మారుస్తారో, లేక సమస్యల వలయంలోనే ఉంచేస్తారో మీ చేతుల్లోనే ఉంది. చరిత్రలో ఒక సర్పంచ్‌గా మిగిలిపోతారా? లేక 'గ్రామ సంస్కర్త'లిగా నిలిచిపోతారా? నిర్ణయం మీదే!

# అందరి చూపు గాంధీ వైపు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07 ముస్తాబాద్**



పద్మనాయక (వెలమ సంఘము ) జిల్లా ఎన్నికలు త్వరలో జరగనున్నాయి ఇట్టి ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులు గా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామానికి చెందిన సురభి గాంధీ రావు పోటీలో వున్నారు అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారం ముమ్మరం చేసి అందరి మద్దతు కూడాగడుతున్నారు పద్మనాయక కుటుంబసభ్యులందరిని కలిసి తనకు మద్దతివ్వాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో పద్మనాయక సభ్యులు పాల్గొన్నారు

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్ 22 (1) (%ఖ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) ఉ ( ఎ), ఉ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 09-12-2025 ఉదయం 6:00 నుండి 24-12-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు అందరూ సహకరించాలని కోరడమైనది. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 09-12-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 24-12-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 , 45ఎఎ (ఈ), 65ఎఎ, 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నాయిస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 %దీచీూ%, సెక్షన్ 70(%ూ), 70(దీ) 70 జ%, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# పంచాయతీ ఎన్నికలపై స్టోరీ

**- సేకరణ తాళ్ల రవీందర్ రెడ్డి సిద్దిపేట బ్యూరో ఇంచార్జ్**
**- పంచాయతీ ఎన్నికలు పచ్చని పొలాలను, పల్లెసీమలను చీల్చే రాజకీయ రణరంగాలుగా మారిపోయాయి**
**- రాజరికాలు కలుషితమై రాజ్యాలు కాలగర్భంలో కలిసిపోయాయి.**
**- ఉగ్రవాదం ఉగ్రరూపం దాల్చి దేశాలు కనుమరుగయ్యాయి.**
**- రాజకీయాలు రాష్ట్రాలను, పట్టణాలను,కలిపేశాయి.**
**- ఇక మిగిలింది పచ్చని పల్లెలే..**
**- ఈ రాజకీయ కాలుష్యపు గాలులు ఇప్పుడు మన పల్లెగడపనీ దాటేసాయి.**



పంచాయతీ ఎన్నికలు ఒకప్పుడు గ్రామాభివృద్ధికి పునాది అయితే ఇప్పుడు కుటుంబాలను, ఊర్లను, బంధాలను చీల్చే విభజనరేఖలుగా మారిపోయాయి.మనిషి మనిషినే శత్రువుగా చూస్తున్న దుస్థితి ఏర్పడింది.ఇంటికో పంచాయతీ సెట్టయ్యింది.అన్నా తమ్ముడు విభిన్న మండపాల్లో నిలబడ్డారు.మామ అల్లుడు రెండు వేర్వేరు రంగులు పట్టుకున్నారు.అక్క చెల్లెమ్మలు రెండు వేర్వేరు బాటలు ఎంచుకున్నారు.ఎన్నికల ముందు ప్రేమాభిమానాల వరుసలు, ఫలితాల తర్వాత ఉంటాయా? ఊడతాయా? ఇది మన గ్రామాల గుండెల్లో నెట్టిన పెద్ద ప్రశ్న. ఈ రాజకీయ వైరస్ మానవ సంబంధాలను మన్నుపాలు చేస్తోంది."గెలిచినవాడు ఓడినవాడు" రేపు అదే ఊర్లో తిరగాలి,అదే బావిలో నీళ్ళు తాగాలి,అదే రైతు గుంటలో పంటలు నాటాలి,అదే దేవాలయంలో పక్కపక్కనే నిలబడి మంగళహారతి అందుకోవాలి.అయితే ఈ చిన్న పంచాయతీ పదవుల కోసం మనిషి మనిషిని కోల్పోవడం ఎంత నేరం?పదవి ఉండేది ఐదేళు ..కానీ మనిషి జీవితంతో వచ్చే బంధం నూరేళ్ళు, అమూల్యం, అనిర్వచనీయము, శాశ్వతము.రాజకీయాల వల్ల చీలిపోయే గ్రామం అభివృద్ధి చెందదు.అది ఓడిపోయిన అభ్యుదయం.అది గెలిచిన ద్వేషం.పంచాయతీ ఎన్నికలు పోటీదారుల మధ్య ఉండాలి కానీ మనిషి మనిషి మధ్య కాదు.రంగులు, వర్గాలు, మతాలు, గుంపులు కోసం విభజించే నాయకులకంటే మన ప్రేమాభిమానాలను పణంగా పెట్టే మనమే పెద్ద తప్పు చేస్తున్నాము పదవి వస్తుంది, పోతుంది కానీ బంధాలు పోతే తిరిగి రావు.కాబట్టి ఇప్పుడు గ్రామాలు జాగ్రత్తగా ముందడుగు వేయాలి:పంచాయతీలు గెలవాలి కానీ పల్లెగుండెలు చీల్చకూడదు.రాజకీయాలు రావాలి కానీ మనిషి బంధం పోకూడదు.అదే అభివృద్ధి,అదే విజయం,అదే నిజమైన పంచాయతీ.పదవుల్ని మనిషి అలంకరిస్తాడు కానీ బంధాలు మనిషిని ఆనందాన్ని ఇస్తాయి కాబట్టి పదవుల కోసం బంధాలను బలి చేసుకోకండి గెలుపు సంతోషాన్ని ఇవ్వాలి కానీ మనుషుల మధ్య విషాదాన్ని మిగిల్చకూడదు. అర్థం చేసుకోండి విడి విడిగా పోటీ పడండి గెలిచాక కలిసి బంధాలను నిలుపుకోండి.

# సంఘం పురోగతికి పాటుపడతాం

**- పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
ఈరోజు వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బూర గణేష్, ఉపాధ్యక్షుడిగా అలిశెట్టి రామచంద్రం,ప్రధాన కార్యదర్శిగా చిప్ప నవీన్, కోశాధికారిగా అలిశెట్టి రవీందర్, దైవశెట్టి గా బూర మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ 'తమ ఎన్నికకు సహకరించిన కుల బాంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంఘ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, అందరికీ అందుబాటులో ఉండి అందరం కలిసి ప్రగతి దిశగా పయనిద్దామని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, పెద్దలు పాల్గొన్నారు.



# వేదపాఠశాలలో మొక్కలు నాటిన. గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, మాజీ ఎంపీ సంతోష్ కుమార్.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



పుట్టినరోజు సందర్భంగా కీసర సమీపంలోని శ్రీ గాయత్రీ సాంగ వేద విద్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా వేద గురువులు సంతోష్ కుమార్ కి వేద ఆశీర్వచనాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం వేద విద్యాలయ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వేద విద్యాలయ నిర్వహణకు తన వంతు సాయంగా లక్ష రూపాయలు అందించారు. భవిష్యత్ లో కూడా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నిర్వాహకులకు తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలన

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



రా జన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి, రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెత్తెట్ల లస్మయ్య ఏకగ్రీవం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెత్తెట్ల లస్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి లస్మయ్య ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరు వార్డులకు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికైన వారికి శు భాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించారు.

# బాలరాజ్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను

**- గ్రామ సమస్యలపై నాకు అవగాహన ఉంద్ని**
**- ఒకసారి అవకాశం ఇచ్చి చూడండ్ని**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**







గ్రామంలోని సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉందని నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను అని ఒకసారి అవకాశం ఇచ్చి అభివృద్ధి కి మీ ఓటు వేయండి అంటూ బాలరాజ్ పల్లి సర్పంచ్ అభ్యర్థి నేదూరి ప్రేమలత - నరసయ్య ప్రచారం చేస్తున్నారు ఉంగరం గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలోనడిపిస్తానని,రాత్రింబవళ్ళు ఎలాంటి ఆపద సమయాల్లోనైనా సమస్య ఉంది అంటే మీ ముందు వాలిపోయి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఉంగరం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

# అంత్యక్రియలకు డబ్బుల్లేక మూడు రోజులు మృతదేహంతో కుటుంబం:

**- మానవత్వం చాటిన పోలీసులు, స్వచ్ఛంద సంస్థ.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్ సమీపంలో ఉన్న ఎన్ఎల్‌బీనగర్ ప్రాంతంలో ఒక హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 76 ఏళ్ల స్వామిదాస్ అనే వృద్ధుడు మరణించగా, అతని అంత్యక్రియలు నిర్వహించడానికి డబ్బులు లేక అతని కుటుంబ సభ్యులు మూడు రోజుల పాటు మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచుకున్నారు. స్వామిదాస్ చిన్న కూతురు సలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించేది. అయితే, తన తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో అతడిని చూసుకోవడానికి ఉద్యోగం మానేసింది. ఈ క్రమంలో, స్వామిదాస్ ఆరోగ్య పరిస్థితి విషమించి మరణించాడు. అంత్యక్రియలు జరిపించడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో, కుటుంబ సభ్యులు నిస్సహాయ స్థితిలో మూడు రోజుల పాటు మృతదేహాన్ని ఇంట్లోనే పెట్టుకుని జీవించారు. మూడు రోజులుగా ఆ కుటుంబం బయటకు రాకపోవడంతో, అనుమానం వచ్చిన ఇంటి యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, విషయం తెలుసుకుని చలించిపోయారు. వెంటనే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం, ఒక స్వచ్ఛంద సంస్థ సహాయంతో స్వామిదాస్ అంత్యక్రియలు గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ ఘటన సమాజంలో ఆర్థిక అసమానతలు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి సహాయం చేయాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తు చేసింది. పోలీసులు మరియు స్వచ్ఛంద సంస్థ చూపిన మానవత్వం పలువురి ప్రశంసలు అందుకుంది.

# జ్వారం లో మానవత్వం చాటుకున్న జర్నలిస్టు కిరణ్ కుమార్ - తల్లిదండ్రులు రత్నం శ్యామల దంపతులు

**క్రిస్మస్ కానుకగా వృద్ధ దంపతులు కర్రెన్న దేవమ్మలకు**
**- నిత్యవసర సరుకులు బట్టలు,5వేలు నగదు అందజేత**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**





జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామం లో నిస్సహాయ స్థితిలో ఉన్న కర్రెన్న దేవమ్మ వారి మనవరాలు ఆర్థిక స్థితి గతులను జర్నలిస్ట్ ఎస్. తిరుమలేష్ ద్వారా తెలుసుకొని స్వయంగా బిజ్వారం గ్రామానికి చేరుకొని వృద్ధ దంపతులు కర్రెన్న, దేవమ్మ లకు,కుటుంబ బాధ్యత మోస్తున్న విద్యార్థి మనవరాలుకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులను,నూతన దుస్తులు,వారి ఆరోగ్య క్షేమం విషయమై వైద్య పరంగా మెరుగుపడేందుకు 5000 /- నగదును అందజేసి మానవత్వాని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మేము కూడా గతంలో పేదరికంలో ఉన్న సమయంలో మా తల్లిదండ్రులు మేము కానీ ఇలాగే నిస్సహాయ స్థితి పరిస్థితులు, పేదరిక జీవనాన్ని గడిపామని,మాలాంటి బాధలు మరొకరు పడకూడదని,మాకున్నంతలో అందుకు మా వంతుగా క్రిస్మస్ కానుకగా మా తల్లిదండ్రులు దివంగత చిన్న సోమన్న నీలమ్మ జ్ఞాపకార్థమై చిన్న సహాయాన్ని చేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారిని ఎంతోమంది మానవతామూర్తులు ముందుకు వచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంలో రత్నం శ్యామల కుటుంబ సభ్యులు జర్నలిస్ట్ కిరణ్ కుమార్, రవీందర్,స్వప్న,అరుణ,నరసింహ,బిజ్వా రం ఎస్.తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# పదవులు కోసం బంధాలను బలి చేసుకోకండి

**మేకార్తి దినపత్రిక,07 తాళ్ల రవీందర్ రెడ్డి సిద్దిపేట బ్యూరో ఇంచార్జ్**



పంచాయతీ ఎన్నికలు పచ్చని పొలాలను, పల్లెసీమలను చీల్చే రాజకీయ రణరంగాలుగా మారిపోయాయిలి
రాజరికాలు కలుషితమై రాజ్యాలు కాలగర్భంలో
కలిసిపోయాయి. ఉగ్రవాదం ఉగ్రరూపం దాల్చి దేశాలు కనుమరుగయ్యాయి.
రాజకీయాలు రాష్ట్రాలను, పట్టణాలను,కలిపేశాయి. ఇక మిగిలింది పచ్చని పల్లెలే..
ఈ రాజకీయ కాలుష్యపు గాలులు ఇప్పుడు మన పల్లెగడపనీ దాటేసాయి.
పంచాయతీ ఎన్నికలు ఒకప్పుడు గ్రామాభివృద్ధికి పునాది అయితే ఇప్పుడు కుటుంబాలను, ఊర్లను, బంధాలను చీల్చే విభజనరేఖలుగా మారిపోయాయి. మనిషి మనిషినే శత్రువుగా చూస్తున్న దుస్థితి ఏర్పడింది. ఇంటికో పంచాయతీ సెట్టయ్యింది. అన్నా తమ్ముడు విభిన్న మండపాల్లో నిలబడ్డారు. మామ అల్లుడు రెండు వేర్వేరు రంగులు పట్టుకున్నారు. అక్క చెల్లెమ్మలు రెండు వేర్వేరు బాటలు ఎంచుకున్నారు. ఎన్నికల ముందు ప్రేమాభిమానాల వరుసలు, ఫలితాల తర్వాత ఉంటాయా? ఊడతాయా? ఇది మన గ్రామాల గుండెల్లో నెట్టిన పెద్ద ప్రశ్న. ఈ రాజకీయ వైరస్ మానవ సంబంధాలను మన్నుపాలు చేస్తోంది. “గెలిచినవాడు ఓడినవాడు” రేపు అదే ఊర్లో తిరగాలి,అదే బావిలో నీళ్లు తాగాలి,అదే రైతు గుంటలో పంటలు నాటాలి,అదే దేవాలయంలో పక్కపక్కనే నిలబడి మంగళహారతి అందుకోవాలి. అయితే ఈ చిన్న పంచాయతీ పదవుల కోసం మనిషి మనిషిని కోల్పోవడం ఎంత నేరం? పదవి ఉండేది ఐదేళ్లు. కానీ మనిషి జీవితంతో వచ్చే బంధం నూరేళ్ళు, అమూల్యం, అనిర్వచనీయము, శాశ్వతము. రాజకీయాల వల్ల చీలిపోయే గ్రామం అభివృద్ధి చెందదు. అది ఓడిపోయిన అభ్యుదయం. అది గెలిచిన ద్వేషం. పంచాయతీ ఎన్నికలు పోటీదారుల మధ్య ఉండాలి కానీ మనిషి మనిషి మధ్య కాదు. రంగులు, వర్గాలు, మతాలు, గుంపులు కోసం విభజించే నాయకులకంటే
మన ప్రేమాభిమానాలను పణంగా పెట్టే మనమే పెద్ద తప్పు చేస్తున్నాము
పదవి వస్తుంది, పోతుంది కానీ బంధాలు పోతే తిరిగి రావు.

**కాబట్టి ఇప్పుడు గ్రామాలు జాగ్రత్తగా ముందడుగు వేయాలి:**

పంచాయతీలు గెలవాలి కానీ పల్లెగుండెలు చీల్చకూడదు. రాజకీయాలు రావాలి కానీ మనిషి బంధం పోకూడదు. అదే అభివృద్ధి,అదే విజయం,అదే నిజమైన పంచాయతీ. పదవుల్ని మనిషి అలంకరిస్తాడు కానీ బంధాలు మనిషిని ఆనందాన్ని ఇస్తాయి కాబట్టి పదవుల కోసం బంధాలను బలి చేసుకోకండి గెలుపు సంతోషాన్ని ఇవ్వాలి కానీ మనుషుల మధ్య విషాదాన్ని మిగిల్చకూడదు. అర్ధం చేసుకోండి విడి విడిగా పోటీ పడండి గెలిచాక కలిసి బంధాలను నిలుపుకోండి.

# మిత్రునిఅంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**- మిత్రుడు అనారోగ్యంతో అకాల మరణం**
**- పాడేమోసి మానవత్వాన్ని చాటుకున్న మిత్రులు**
**-1997-98 పదవ తరగతి బ్యాచ్ మేట్ ఆర్థిక సహాయం**

**మేకార్తి దినపత్రిక బోథ్.డిసెంబర్ .07 అదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



స్నేహానికన్న మిన్న లోకాన లేదురా. రక్త సంబంధాలు బంధుత్వం కంటే స్నేహానికి మించినది ఏది లేదు అని అంటారు. స్నేహితుని కుటుంబం ఎప్పుడూ బాగుండాలని కోరుకునేది స్నేహితులే. ఈ క్రమంలోనే తమ స్నేహితుడు అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో తమతో పదో తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబానికి ఆర్థిక దన్నుగా నిలిచారు. ఒకసారి వివరాలు లోకి వెళ్తేబోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన భుక శేఖర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. 1997- 98 పదవ తరగతి విద్యార్థులు తమతో పాటుగా కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో కలత చెందారు. దీంతో తమ మిత్రుని కుటుంబ పరిస్థితి తెలుసుకొని, మిత్రుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసి తమ పెద్దమనుషులు చాటుకున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగరంలో ఆయన అంతక్రియలలో మిత్రులు పాల్గొని పాడేమోసి మిత్రునిపై తమ ప్రేమను చాటుకున్నారు. భవిష్యత్తులో తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 97 .98 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఆలయంలో మంగళవారం మాంసంతో భోజనం

**మేకార్తి దినపత్రిక,**



హైదరాబాద్‌కు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో సిద్దిపేట పట్టణం ఉంది. అక్కడి వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలోని చింతల్ చెరువు వద్ద వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ఒక విశిష్టత ఉంది. అక్కడ ప్రతీ మంగళవారం మాంసంతో భక్తులకు భోజనం పెడతారు.పట్టణానికి చెందిన అందే కృష్ణారెడ్డి పూర్వీకులు రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారు పసుపులో వెలిసిందని చెబుతూ... తమకు చెందిన 6 ఎకరాల 12 గుంటల స్థలాన్ని ఆలయం కోసం కేటాయించారు. ఆ తల్లినే వారు ఇలవేల్పుగా కొలిచేవారట. ఆ స్థలంలోనే చిన్న ఆలయాన్ని కూడా నిర్మించారు. అయితే తరాలు మారుతున్న కొద్దీ వ్యక్తిగత అవసరాల కోసం ఆలయ ప్రాంతం మినహా మిగతా స్థలాన్ని ఇతరులకు అమ్మేశారు. సరిగ్గా 15 ఏళ్ల క్రితం కృష్ణారెడ్డి కుటుంబంలోని ఒక మహిళకు అమ్మవారు కలలో ప్రత్యక్షమై, ఆ స్థలంలో దేవాలయాన్ని నిర్మించాలని సూచన చేసిందట. దాంతో అమ్మవారి ఆజ్ఞ మేరకు ఆ స్థలంలో రూ. 25 లక్షల సొంత డబ్బుతో ఆలయాన్ని పునర్నిర్మించారు. అప్పటి నుంచి రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి భక్తుల రాకపోకలు ఊపందుకున్నాయి.

**ఇతర ప్రాంతాల నుంచి భక్తుల రాక**

చింతల్ చెరువు రేణుక ఎల్లమ్మ స్వయంభూ పేరిట అమ్మవారిని భక్తులు కొలుస్తుండటంతో... సిద్దిపేట జిల్లాతో పాటు నిజామాబాద్, భోదన్, భైంసా, మహారాష్ట్ర, పెద్దపల్లి, ముస్తాబాద్, మంచిర్యాలతో పాటు అనేక ప్రాంతాల నుంచి భక్తులు ప్రతీ రోజు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నారు. ఆలయంలో కృష్ణారెడ్డి కుటుంబసభ్యులతో పాటు, సిద్దిపేటకు చెందిన ఒక కుటుంబం అమ్మవారికి నిత్య సేవలు చేస్తున్నారు. ప్రతీ ఏడాది మే 18న ఆలయ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

**మాంసాహారం ఎందుకు?**

రేణుక ఎల్లమ్మ స్వయంభూ ఆలయం పునఃనిర్మాణం జరిగి, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన నాటి నుంచి భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మొదట్లో ఆలయంలో శాకాహార భోజనం మాత్రమే ఉండేది. అయితే అమ్మవారి భక్తులు తాము కోరుకున్న కోరికలు తీరగానే, మంగళవారం అమ్మవారికి బోనాలతో ఊరేగింపుగా వచ్చి మేకలను బలివ్వడం మొదలెట్టారు. దాంతో ఆలయ ప్రాంగణంలో మిగతా రోజుల్లో శాకాహార భోజనం పెడుతున్నప్పటికీ, గత మూడేళ్లుగా ప్రతీ మంగళవారం మాంసాహార భోజనం వడ్డించడం ఆనవాయితీగా మారింది.అమ్మవారి ప్రసాదంగా భావించి, మాంసం భోజనాన్ని తినేందుకు ప్రతీ మంగళవారం 300 నుంచి 400 మందికి పైగా భక్తులు ఆలయానికి వస్తుంటారు. చాలామంది మొక్కులు తీరడంతో, మేకను బలిచ్చి భోజనాలు పెడుతుండగా... దాతలు ఎవరూ లేకుంటే ఆలయ నిర్వాహకులే మంగళవారం నాడు మాంసాహారాన్ని అందిస్తున్నారు. భక్తులు కూడా ప్రసాదంగా భావించి, వరుసక్రమంలో మటన్ భోజనం చేస్తుంటారు.

"గ్రామ దేవతగా భావించే చింతల్ చెరువు ఎల్లమ్మ తల్లి దీవెనలతో ఆలయానికి వస్తున్న భక్తులకు శాకాహారంతో పాటు మంసాహార భోజనాన్ని అందిస్తున్నాం. భక్తుల కోర్కెలు తీరడంతో... మొక్కుల చెల్లింపులో భాగంగా అందిస్తున్న మేకలు, బియ్యంతో ఇక్కడే వంట చేసి భక్తులకు ప్రతీ మంగళవారం కడుపునిండా భోజనం పెడుతున్నాం. భక్తులు, దాతలు ముందుకు రాకుంటే మేమే సొంత డబ్బులు వెచ్చించి మరీ మటన్ భోజనం అందిస్తున్నాం" అని ఆలయ నిర్వాహకుడు అందే కృష్ణారెడ్డి తెలిపారు.మొత్తానికి ఈ ఆలయంలో ప్రతీ మంగళవారం పండగ వాతవరణమే కనిపిస్తుంది. గత పదేళ్లుగా ఆలయంలో బోనాలు నిర్వహిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. సాధారణంగా ఏదైనా పండుగ వస్తే ఇంట్లో బోనాలు తీయడం, మేకను బలివ్వడం, బంధువులతో కలిసి సరదాగా గడుపుతుంటారు. కానీ ఇక్కడ మాత్రం ఆలయానికి వచ్చే వారంతా కుటుంబసభ్యుల్లా కలిసిపోయి, అందరితో కలిసి భోజనం చేస్తుంటారు. అమ్మవారి అనుగ్రహం దక్కిందని సంతృప్తిని వ్యక్తం చేస్తారు. ఎల్లమ్మ తల్లిని 'కోరిన కోరికలు తీర్చితే, తాము కూడా యాటతో భోజనం పెడతామ'ని మొక్కుకుంటారు..

# విమానాల రద్దుపై ఇండిగో కొత్త ప్రకటన సాయంత్రంలోపు 1500 విమానాలు

**మేకార్తి దినపత్రిక,**




ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. ఈ రోజు కూడా వందకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఇండిగో సంస్థ ప్రయాణీకులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఓ కీలక ప్రకటన చేసింది. సాయంత్రం లోపు 1,500 విమానాలు నడుపుతామని ప్రకటించింది. 95 శాతం నెట్‌వర్క్ కనెక్టివిటీని పునరుద్ధరించామని చెప్పింది. 135 ఎయిర్‌పోర్టుల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణీకులకు మళ్లీ క్షమాపణలు చెప్పింది. ప్రయాణీకుల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపింది.

**144 ఇండిగో విమానాలు రద్దు**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు రావాల్సిన 70 ఇండిగో విమానాలు రద్దయ్యాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన మరో 74 ఇండిగో విమానాలను ఎయిర్ లైన్స్ అధికారులు రద్దు చేశారు. మొత్తం 144 విమానాలను రద్దు చేసినట్టు ఎయిర్ లైన్స్ అధికారులు ప్రకటించారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు ఇండిగో కౌంటర్ వద్ద ప్రయాణీకుల పడిగాపులు ఇంకా కొనసాగుతున్నాయి. టికెట్ క్యాన్సిల్ అయిన ప్రయాణీకులకు ఇండిగో ఎయిర్ లైన్స్ అమౌంట్ రిఫండ్ చేస్తోంది. మరి కొంతమంది ప్రయాణీకులను ఇతర విమానాల్లో సర్దుబాటు చేస్తోంది.కాగా, ఇండిగో సంక్షోభం దృష్ట్యా ప్రయాణీకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. స్పైస్ జెట్ 100 అదనపు విమానాలు నడుపుతోంది. ముంబై, ఢిల్లీ, పూణె, హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. చెన్నై, బెంగళూరుతో పాటు విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, విశాఖకు ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఇండిగో ప్రయాణీకులకు ఊరట నివ్వటం లేదు. విమాన సర్వీసులు రద్దవటం కారణంగా నష్టోయిన వారు తీవ్ర ఆగ్రహావేశాలకు గురవుతున్నారు.

# సిరిసిల్ల జిల్లాలో స్వామీజీ వేషంలో భారీ మోసం...

**- గుప్త నిధుల పేరుతో మోసం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు..**
**- నలుగురు వ్యక్తులు అరెస్ట్ రూ.3 లక్షలు స్వాధీనం..**
**- గుప్త నిధుల పేరుతో రూ.4 లక్షలు కాజేసిన కేటుగాళ్లు..**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వామీజీ వేషంలో భారీ మోసం... స్వామీజీ వేషధారణలో అమాయక ప్రజలను నమ్మించి, ఇంట్లో నిధులు ఉన్నాయని, వాటిని బయటకు తీస్తామని చెప్పి బెదిరించి భారీగా డబ్బులు కాజేసిన నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఈ వివరాలను వెల్లడించారు. సుమారు రెండు నెలల క్రితం, సెప్టెంబర్ రెండో వారంలో, పెద్దూరు గ్రామానికి చెందిన మేకల నరేష్ అనే వ్యక్తి స్వామీజీ వేషంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గ వేణు ఇంటికి వచ్చాడు. అతనికి పిల్లలు లేరని తెలుసుకున్న నరేష్, ఇంట్లో ఎవరో మంత్రాలు చేశారని, అందుకే పిల్లలు కలగడం లేదని నమ్మించాడు. తాయత్తులు కడతానని చెప్పి తొలి విడతగా రూ. 3,000 తీసుకున్నాడు. వేణు కుటుంబం డబ్బు ఇవ్వడంతో, ఇంకా ఎక్కువ లాగాలని పథకం పన్నిన నరేష్, వారి ఇంట్లో బంగారు నిధి దాగి ఉందని, దానిని బయటకు తీసే శక్తి తన వద్ద ఉందని నమ్మించాడు.తన మిత్రుడైన బాబాను పిలిపించి పూజలు చేస్తానని చెప్పి, వేణు నుంచి ముందుగా రూ. 50,000 తీసుకున్నాడు.ఆ తర్వాత నరేష్‌తో పాటు పెద్దూరుకు చెందిన కడవంచ ప్రసాద్, సిరిసిల్ల చంద్రంపేటకు చెందిన సదుల దేవేందర్ కలిసి రాత్రిపూట వేణు ఇంటికి వచ్చారు. ఇంట్లో పూజలు చేసినట్టు నటించి, నిధి కోసం గుంత తవ్వినట్టుగా చేసి, అందులో ఒక చిన్న విగ్రహం లాంటిది పెట్టి, అది కొద్దిగా కనిపించేలా చేసి వెంటనే మూసివేశారు. ఆపై, "మీ ఇంట్లో నిధికి నాగబంధం ఉన్నది. మనం ఇలానే తవ్వితే మన ప్రాణాలు పోతాయి" అని బెదిరించారు.

నాగబంధం తొలగించాలంటే అఘోరాను పిలిపించి క్షుద్ర పూజ చేయాలని, ఇందుకోసం మరో రూ. 3,40,000 ఖర్చు అవుతుందని, లేదంటే నాగబంధం విడుదలయ్యి ఇంట్లో వారందరికీ అరిష్టం జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వేణు కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశారు. భయపడిన వేణు ఆ మొత్తాన్ని వారికి చెల్లించడానికి అంగీకరించాడు.నాలుగు రోజులకు డబ్బు ఇచ్చిన తర్వాత, ముగ్గురు నిందితులు చంద్రంపేటకు చెందిన సదుల రాజేశం అనే మరొక వ్యక్తిని అఘోరా వేషంలో తీసుకొని వచ్చారు.పూజ చేసినట్టు నటించి, గుంత తవ్వుతుండగా, వారు వెంట తెచ్చుకున్న



కోరలు తీసిన పామును ఆ గుంతలో వేశారు.ఆ పాము సదుల దేవేందర్‌ను కరిచినట్టుగా నమ్మించి, దేవేందర్ రక్తం కక్కుతున్నట్టుగా నటించాడు. అతన్ని అర్జెంట్‌గా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ప్రాణం పోతే మీ ఇంటికే ప్రమాదం, మీపైనే కేసు అవుతుంది అంటూ బెదిరించారు.భయపడిన వేణు వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లమని కోరగా తమ దగ్గర డబ్బులు లేవని చెప్పి, అదనంగా మరో రూ. 15,000 ఇవ్వాలని బెదిరించి వసూలు చేశారు.మొత్తం రూ. 4,08,000 కాజేసి, దేవేందర్‌ను హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్టుగా నటించి అక్కడి నుంచి ఉడాయించారు.ఆ తర్వాత నరేష్ ఎంత ప్రయత్నించినా దొరకకపోవడంతో, మోసపోయానని గ్రహించిన బాధితుడు దుగ్గ వేణు, తేదీ 25.11.2025న కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దర్యాప్తులో భాగంగా, నిజామాబాద్ గ్రామ శివారులోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నిందితులు మేకల నరేష్, కడవంచ ప్రసాద్, సదుల దేవేందర్ మళ్లీ గ్రామంలో సంచరించడానికి రాగా, ముందస్తు సమాచారం మేరకు ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి స్టేషన్ సిబ్బంది మరియు సీసీఎస్ టీం వారితో కలిసి ముగ్గురిని అరెస్ట్ చేశారు.వీరి వద్ద నుండి రూ. 3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు ఛేదించిన ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి స్టేషన్ సిబ్బంది మరియు సీసీఎస్ టీం వారిని సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు."ఎవరైనా వ్యక్తులు స్వామీజీ వేషంలో వచ్చి మీ ఇంట్లో నిధి ఉన్నదని గానీ, లేదా ఇతర బలహీనతలను ఆసరాగా చేసుకుని నమ్మించడానికి ప్రయత్నం చేసినట్లయితే, ప్రజలు ఎవరూ వాటిని విశ్వసించరాదు" అని కోరారు. అలాంటి వారెవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్టు సమాచారం ఉన్నట్లయితే, వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు.

# అంత్యక్రియలకు డబ్బుల్లేక మూడు రోజులు మృతదేహంతో కుటుంబం: మానవత్వం చాటిన పోలీసులు, స్వచ్ఛంద సంస్థ

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07 హైదరాబాద్**

హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్ సమీపంలో ఉన్న ఎన్‌ఎల్‌బీనగర్ ప్రాంతంలో ఒక హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 76 ఏళ్ల స్వామిదాస్ అనే వృద్ధుడు మరణించగా, అతని అంత్యక్రియలు నిర్వహించడానికి డబ్బులు లేక అతని కుటుంబ సభ్యులు మూడు రోజుల పాటు మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచుకున్నారు.స్వామిదాస్ చిన్న కూతురు సలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించేది. అయితే, తన తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో అతడిని చూసుకోవడానికి ఉద్యోగం మానేసింది. ఈ క్రమంలో, స్వామిదాస్ ఆరోగ్య పరిస్థితి విషమించి మరణించాడు. అంత్యక్రియలు జరిపించడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో, కుటుంబ సభ్యులు నిస్సహాయ స్థితిలో మూడు రోజుల పాటు మృతదేహాన్ని ఇంట్లోనే పెట్టుకుని జీవించారు.మూడు రోజులుగా ఆ కుటుంబం బయటకు రాకపోవడంతో, అనుమానం వచ్చిన ఇంటి యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, విషయం తెలుసుకుని చలించిపోయారు. వెంటనే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి



తరలించారు. అనంతరం, ఒక స్వచ్ఛంద సంస్థ సహాయంతో స్వామిదాస్ అంత్యక్రియలు గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ ఘటన సమాజంలో ఆర్థిక అసమానతలు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి సహాయం చేయాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తు చేసింది. పోలీసులు మరియు స్వచ్ఛంద సంస్థ చూపిన మానవత్వం పలువురి ప్రశంసలు అందుకుంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రేవంత్ బ్రాండ్!

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ జరగనుంది. తర్వాత మూడు రోజుల పాటు సామాన్య ప్రజలకు అనుమతి ఉంటుంది. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు సినీ, క్రీడా రంగాల దిగ్గజాలు తరలి వస్తున్నారు. ఒలింపిక్ స్వర్ణ పతకాల లక్ష్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడం వంటి ప్రభుత్వ ప్రణాళికలపై చర్చలు జరగనున్నాయి.



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ సమ్మిట్‌ను ప్రారంభిస్తారు.సమ్మిట్‌లో 27 ప్రత్యేక సెషన్లు ఉంటాయి. ఇవి వివిధ రంగాలపై చర్చలు నిర్వహిస్తారు. 'ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్' సెషన్ ప్రధాన ఆకర్షణ. ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రకటిస్తారు. క్రీడా దిగ్గజాలు ఒలింపిక్ పతకాల సాధనకు సూచనలు, లక్ష్యాలు చర్చిస్తారు. సినిమా రంగంలో స్టూడియోల నిర్మాణానికి అవసరమైన ఎక్విప్‌మెంట్, టెక్నాలజీ, స్థలాలపై చర్చలు జరుగనున్నాయి.క్రీడా రంగంలో ఒలింపిక్ స్వర్ణ పతక విజేత పీ.వి. సింధు, మాజీ క్రికెట్ కెప్టెన్ అనిల్ కుంబ్లే, బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపిచంద్, షూటింగ్ ఒలింపిక్ పతకవిజేత గగన్ నారంగ్, మాజీ బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జ్వాలా గుత్తా 'ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్' సెషన్‌లో పాల్గొంటారు. సినిమా రంగం నుంచి రాజమౌళి, రితేష్ దేశ్ ముఖ్, తెలుగు సినిమా డైరెక్టర్ సుకుమార్, వంటి వారు హాజరవుతారు. తొమ్మిదో తేదీన ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీత కచేరీ ఉంటుంది. తెలంగాణ నృత్య కళాకారురాలు పద్మజారెడ్డి ప్రత్యేక నృత్య ప్రదర్శన ఇస్తారు. బుధవారం నుంచి సామాన్య ప్రజలు కూడా సమ్మిట్ కు వెళ్లవచ్చు. ప్రత్యేక ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

# మహిళ అదృశ్యం కేసు నమోదు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07 ఎల్లారెడ్డిపేట్**



తేదీ : 07/12/2025 రోజున ఫిర్యాదుదారుడు అయినటువంటి తోకల నవీన్ తండ్రి నరసయ్య వయసు 31 కులం ఎస్సీ మాల గ్రామం రాచర్ల గుల్లపల్లి మండలం ఎల్లారెడ్డిపేట అతడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసింది ఏమనగా అతని భార్య తోకల లక్ష్మణ అనే మహిళను 2017లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడు సంవత్సరాల కుమారుడు నాలుగు సంవత్సరాల కూతురు సంతానం కలదు. నా భార్య ఇంటి వద్దనే బీడీలు చేసుకుంటూ జీవిస్తుంది. ఈరోజు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు నాకు చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు చుట్టుపక్క ప్రాంతాలలో బంధువుల ఇండ్లలో వెతికిన నా భార్య జాడ దొరకలేదని పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశాడు. నా భార్య వెళ్లేటప్పుడు ఫోను తీసుకపోలేదు. నా భార్య లక్ష్మణ జాడ తెలుపాలని ఫిర్యాదు చేయగా ఎస్సై మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07**
వాంకిడి మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. టీపీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు సుగుణ ఆదేశాల మేరకు, వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారి రాజ్యాంగ సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, సమానత్వ భావనపై పలువురు నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని బాబాసాహెబ్ గారిని స్మరించారు. కార్యక్రమం "జై భీమ్" నినాదాలతో సాగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ పోర్ల శంకర్, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బస్కి పేంటు. మండోకర్ మాలయ్య. జాడి సోమ, మహిళలు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

## అక్రమంగా మధ్యమ అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**మేకార్తి దినపత్రిక,డిసెంబర్ 07 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఆదివారం రోజున మధ్యాహ్నం ఎస్ఐ వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో వెళ్లి ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో షేక్ మౌలానా తండ్రి కాసిం వయసు 59 కులం ముస్లిం అను అతడు తన కిరాణా షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని వెళ్లి తనిఖీలు చేయగా మూడు లీటర్ల మద్యం బాటిల్లు 2838/- రూపాయలు విలువగల మద్యాన్ని స్వాధీన పరుచుకొని షేక్ మౌలానా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విమానాల రద్దు



**మేకార్తి దినపత్రిక,**
నేపథ్యంలో ఈ మూడు రోజుల్లో 89 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే శాఖ ప్రకటించింది. రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్ తో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక రైళ్ళు నడుపుతున్నామని తెలిపింది.
సెంట్రల్ రైల్వేలో, పూణే నుండి బెంగళూరు, పూణే నుండి ఢిల్లీ, ముంబై నుండి ఢిల్లీ వంటి మార్గాల్లో 14 ప్రత్యేక రైళ్ల సేవలను, పశ్చిమ రైల్వేలో, భివానీ నుండి ముంబై , ముంబై నుండి షకుర్‌బస్తీ వంటి అనేక మార్గాల్లో ఏడు ప్రత్యేక రైళ్లను ప్రకటించారు.

## ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**మేకార్తి దినపత్రిక ,వేములవాడ రూరల్, డిసెంబర్ - 07**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

# మక్కన్ సింగ్ నేతృత్వంలో అభివృద్ధి

**- రామగుండం ఆధ్యాత్మిక హబ్‌గా మారుతున్నదీ**
**- సుతారి లక్ష్మన్ బాబు మంధేన వెంకటేష్**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07**
రామగుండం నియోజకవర్గాన్ని ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ చేసిన కృషి ప్రజల్లో విశేష స్పందన తెచ్చుకుందని జిల్లా కాంగ్రెస్ నేతలు సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ పేర్కొన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి, భక్తి కార్యక్రమాలకు ఒకే తీరులో ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గానికి కొత్త ఊపిరి తీసుకొచ్చారని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం చండి యాగాలు, హోమాలు, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మక్కన్ సింగ్ ప్రాంతీయ భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఇద్దరు నేతలు అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సమీపంలోని టీ -జంక్షన్ వద్ద 27 అడుగుల ఎత్తైన వినాయక విగ్రహ నిర్మాణ శంకుస్థాపన ప్రజల్లో ఆధ్యాత్మికత పట్ల మరింత ఆసక్తిని కలిగించిందని పేర్కొన్నారు. అదే విధంగా ఎంఆరో కార్యాలయం సమీప గుట్టపై స్వంత ఖర్చులతో ఆంజనేయ స్వామి ఆలయం నిర్మించడం ద్వారా ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక గమ్యస్థానంగా రూపుదిద్దుతున్నారన్నారు. మక్కన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయాలు సాధిస్తారని సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ నమ్మకం వ్యక్తం చేశారు.

# వల్భాపూర్ అభివృద్ధే లక్ష్యం

**- సర్పంచ్ అభ్యర్థి జీడీ శోభ వెంకటస్వామి**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07**
వల్భాపూర్ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం తమ ఏకైక ధ్యేయమని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జీడీ శోభ వెంకటస్వామి స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను పరిచయం చేసుకుంటూ ఆమె మాట్లాడారు. వల్భాపూర్ ప్రజల ఆశీస్సులు, నమ్మకమే తన శక్తి అని పేర్కొంటూ గ్రామంలో ఏ ఇంటికైనా వెళ్లినా వినిపించే సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా ప్రభుత్వస్థాయికి నిరంతరం విన్నవిస్తాను. ప్రజల సంక్షేమమే మా సంకల్పం అని తెలిపారు. శోభ మాట్లాడుతూ గ్రామంలో శుద్ధి నీటి సరఫరా మరింత మెరుగుపరిచే చర్యలు, చెరువుల సంరక్షణతో పాటు రైతుల అవసరాలకు తోడ్పడే కార్యక్రమాలను చేపట్టే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రహదారులు, డ్రైనేజ్, వీధిదీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని చెప్పారు. గ్రామంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అయ్యే చర్యలు తీసుకుంటామని సూచించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, యువతకు ఉపాధి మార్గాల కోసం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. వృద్ధులు, వికలాంగులకు మరింత ఆదరణ లభించేలా పథకాలందజేతను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఓటు తనపై ఉంచిన నమ్మకానికి ప్రతీక అని చెప్పిన శోభ



వల్భాపూర్‌లో గులాబీ జెండా మరోసారి ఎగురుతుంది. ప్రజలే మా నాయకులు, ప్రజలే మా బలం. మీ ఆశీర్వాదాలే మా విజయానికి పునాది అని నమ్మకంగా తెలిపారు. ఇక బిఆర్ఎస్ తరఫున ప్రకటించిన వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాలో 1వ వార్డులో నరేంగుల శివకుమార్, 2వ వార్డులో నలుబాల మధు, 3వ వార్డులో మారమల్లు తిరుపతి, 4వ వార్డులో తాళ్లపెల్లి శ్రీనివాస్, 5వ వార్డులో బుర్ర విజయరాములు, 6వ వార్డులో తాళ్లపెల్లి కవిత, 7వ వార్డులో జీడి కోమల, 8వ వార్డులో మారముళ్ల తిరుమల, 9వ వార్డులో కాంతాల సమ్మిరెడ్డి, 10వ వార్డులో నలుబాల రాజేష్ ఉన్నారు. వల్భాపూర్ ప్రజల మద్దతుతో విజయం ఖాయమని శోభ ధీమాగా ప్రకటించారు.

# అంబేద్కర్ 69వ వర్ధంతి సభలో పిలుపు

**- కుల వర్గ పోరాటాల ద్వారానే సమసమాజం సాధ్యం:**
**- సిపిఎం నాయకుడు ఎం. చుక్కయ్య**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా 31వ డివిజన్, న్యూ శాయంపేట సుర్జిత్ నగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. చుక్కయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించిన అనంతరం, సిపిఎం నాయకుడు కారు ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. చుక్కయ్య మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో సమాజాన్ని చీల్చిన కుల వ్యవస్థ అట్టడుగు వర్గాలను బానిసలుగా మార్చిందని, అలాంటి దేశానికి అంబేద్కర్ రాజ్యాంగం రూపకల్పన చేసి సమానత్వానికి పునాది వేశారని గుర్తుచేశారు. అనేక మతాలు, కులాలు, భాషలతో ఉన్న భారతదేశాన్ని "వైవిధ్యంలో ఏకత్వం"గా నిలబెట్టింది రాజ్యాంగమేనని చెప్పారు. మహిళా హక్కుల కోసం ముంబై అసెంబ్లీలో తీర్మానాలు చేయించిన మేధావి, న్యాయశాఖ మంత్రిగా ఆస్తి హక్కులు, సమాన వేతనం కల్పించే హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టిన గొప్ప సంస్కర్త అంబేద్కరని గుర్తు చేశారు. ఆ బిల్లును అడ్డుకోవడంతో మంత్రి పదవికి రాజీనామా చేసిన అంబేద్కర్ నిజమైన సామాజిక న్యాయయోధుడని అన్నారు. బీజేపీ%–%ఆర్ఎస్ఎస్ మత ఆధిపత్య రాజకీయాలపై తీవ్రంగా విమర్శలు చేస్తూ%ొ%దేశ ప్రజలను మతపరంగా విభజించి, మైనార్టీలను రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. పార్లమెంట్‌లో 400 సీట్ల వాగ్దానాలతో రాజ్యాంగ మార్పుల బెదిరింపులు ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం "విజ్ఞాన శాస్త్ర ఆధారిత పత్రం" కాగా, దాన్ని తొలగించి మనుస్మృతిని అమలు చేయాలనే ప్రయత్నాలు దేశాన్ని చీకటి వైపు నెడతాయని చుక్కయ్య తెలిపారు. అలాంటిదే జరిగితే మహిళలు, దళిత%–%గిరిజనాలు, మైనార్టీలు, కార్మిక వర్గాలకు ఉన్న రాజ్యాంగ రక్షణలు సర్వస్వంగా కోల్పోతాయని అన్నారు. "కుల వ్యవస్థ ఉన్న ఈ దేశంలో కుల పోరాటంతో పాటు దోపిడి వర్గాలపై వర్గ పోరాటాలు కూడా అనివార్యం. సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలు లేని సమసమాజం నిర్మించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ధర్నా ప్రభాకర్, వంగ సాదానందం, పెండ్యాల లక్ష్మణ్, కేతమ్మ, ఎం.డి. షర్ఫుద్దీన్, వై. లక్ష్మి, ఎం. రజిత, ఇనుముల వనమాల, ఎర్ర అంజమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భర్త చందు గెలుపు కై భార్య విస్తృత ప్రచారం

**- మూడోసారి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం**
**- సారపాక పంచాయతీలో జోరుగా ప్రచారం**
**- భర్త చందు నాయక్ కు మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థన**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07**
బూర్గంపాడు డిసెంబర్ 6 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తంగా మారాయి. పంచాయతీలో ఐటిసి కంపెనీ ఉండడంతో అభ్యర్థులందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నారు. అందరికీ భిన్నంగా స్వాతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న ధారావత్ చందు నాయక్ గెలుపు కొరకు వారి సతీమణి విజయలక్ష్మి విస్తృతంగా సారపాక పంచాయతీలో వాడవాడకి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త చందు నాయక్ గత రెండుసార్లు సారపాక పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందారని ఏడు సంవత్సరాలుగా ఎన్నికలు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మూడవసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఇటువంటి సదవకాశాన్ని వినియోగించుకొని ప్రజల ఆశీస్సులతో మూడోసారి సర్పంచ్ గా గెలుపొంది తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అడుగడుగునా హారతులు పడుతూ మీరే కావాలి మీరే రావాలి అంటున్న సారపాక ప్రజలు. ప్రతి గ్రామంలో ఈ ఏడు సంవత్సరాలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలియజేస్తున్నారని వారి సమస్యలని



గెలుపొందిన వెంటనే చందు నాయక్ పరిష్కరిస్తారని వారు ప్రజలకు హామీ ఇచ్చారు మామ ధారావత్ రాజు 20 సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగారని అటువంటి కుటుంబంలో నా భర్త చందు నాయక్ రెండుసార్లు సర్పంచ్ గా గెలుపొందారని మూడోసారి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారని క్రికెట్ బ్యాట్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరిన చందు నాయక్ సతీమణి ధారావత్ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో స్వాతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వార్డ్ నెంబర్లు చందు నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నీలి రంగుల జండాను సీనియర్ బౌద్ధ ఉపాసకులు, భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే వితరణ గావించారు.అంతకు ముందు బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు క్యాండిల్స్ వెలిగించి,పూలు సర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి , ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, హంసరాజ్,కార్యదర్శి రోషన్ ఉప్రే,



ప్రతాప్,కోశాధికారి శ్రీనివాస్,సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే,రామ బాయి మహిళా మండలి అధ్యక్షురాలు కోబ్రగడే గంగూబాయి,మాజీ సిడిపిఓ సరోజ, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు,నాయకులు దుర్గం పెంటు,విఠల్, రమేష్ మనోజ్ భీమ్రావు, అన్నారావు, నూతన్ ,రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రవి టీ 10 కేఫ్ ప్రారంభించిన పసుమర్తి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07



కల్లూరు పట్టణ పరిధిలో గల మధిర రోడ్ లో శనివారం రవి టీ 10 కేఫ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత కాలంలో ఎన్నో రకాల కేఫ్ లు ఏర్పాటు చేస్తున్నారని పెద్ద పెద్ద పట్టణాలలో ఏర్పాటు చేయవలసిన కేఫ్ లను కల్లూరు పట్టణ పరిధిలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని మంచి ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసి కొత్తకొత్త రుచులతో ఈ చుట్టుప్రక్కల ప్రాంతంలో లేనటువంటి కొత్త ప్రయోగం చేయడం అభినందనీయం అని కేఫ్ యజమాని కుంభగిరి రవి వర్షన్ ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యజమాని రవి మీడియాతో మాట్లాడుతూ మావద్ద తక్కువ ధరలతో అనేక రకాల మిల్లెట్స్( చిరుధాన్యాలు) టిఫిన్ ,టీ లు అందించడం జరుగుతుంది అని అన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ముఖ్య విన్నపం

**- బి ఆర్ ఎస్ పార్టీ కి సహరించండి. కట్రం స్వామిదొర**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07



అశ్వారావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలియజేయనైనది. ఏమనగా. స్థానిక ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ప్రతి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర పిలుపు మేరకు బి ఆర్ ఎస్.పార్టీ బలపరిచిన సర్పంచ్ మెంబర్లకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.ప్రతి టిడిపి కార్యకర్త సహకరించవలసిందిగా పార్టీ ఇంచార్జ్ ప్రకటించడం జరిగింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07



ఈరోజు ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ కర్త విగ్రహానికి 69 వ (మహా పరినిర్వాణ దివస్) వర్ధంతి సందర్భంగా జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అనంతరం జి జి ఫౌండేషన్ చైర్మన్ లయన్ నివేదన్ గుజరాతి %ఎయిట% మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మాత,గొప్ప సంఘ సంస్కర్త,న్యాయ నిపుణుడు,ఆర్థికవేత్త మరియు రాజకీయ నాయకుడు ఆయన దళిత ప్రజల హక్కుల కోసం పోరాడారనీ, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారనీ మరియు భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారనీ అదేవిధంగా భారత రాజ్యాంగ పితామహుడనీ ఆయనకి పిలుస్తారనీ వారు కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో మీడియేషన్ కమ్యూనిటీ బాబగౌడ్,మాజీ కౌన్సిలర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఎంపికైన లెజెండ్ విద్యార్థిని శ్రేష్ఠ నందిని

**- అభినందించిన కరస్పాండెంట్ రాజయ్య**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07




రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కరీంనగర్ భగత్ నగర్‌లోని లెజెండ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రేష్ట నందిని ఎంపికైంది. ఈ నెల 8 నుంచి మూడురోజుల పాటు ఆదిలాబాద్‌లో జరిగే 36వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్‌లో ఆమె పాల్గొననుంది.8వ తరగతి విద్యార్థిని శ్రేష్ట నందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రాజయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెను అభినందించారు.విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, క్రీడల ద్వారా శారీరక మానసిక దారుఢ్యం పెంపొందుతుందని రాజయ్య తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రభావవంతమైన శిక్షణ ఇస్తూ, వివిధ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.క్రీడలకు అవసరమైన వనరులు కల్పిస్తూ, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07

కరీంనగర్ పోలీస్ కమీషనరేటు కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెూంగార్డుల అమూల్య సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశం ఇచ్చారు.?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, హెూంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. మన దేశంలో ఈ వ్యవస్థను 1946లో బాంబేలో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ?"అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన, సమర్థవంతమైన బందోబస్తు విధులు, మరియు ప్రజా రక్షణ చర్యల్లో హెూంగార్డుల సేవలు అమూల్యం" అని సీపీ కొనియాడారు.?విధుల్లో అంకితభావం మరియు ప్రతిభ కనబరిచిన హెూంగార్డులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.?ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ మరియు ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో శారీరక సామర్థ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందించడంలో తోడ్పడతాయని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు విజయకుమార్, వెంకటస్వామి, యాదగిరిస్వామి, హెూంగార్డు ఆర్.ఐ. శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

## బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టదు

**- పార్టీ కోసం కృషిచేసే వారికే ప్రాధాన్యత**
**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి**



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07

పార్టీకి వ్యక్తిరేకంగా పని చేస్తున్న వారిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన బీజేపీ సీనియర్ నాయకులు వంగల బుచ్చిరెడ్డి,వంగల సమ్మిరెడ్డి,ఆత్మకూర్ మాజీ సర్పంచ్ పలకల మంజుల పై పార్టీ సపెన్షన్ వేటు వేస్తుందని తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ మండల కేంద్రంలో చలామణి అవుతున్న ముగ్గురు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అమ్ముడు పోయారని ఆరోపించారు.స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలిచినా ఓడిన ఒంటరిగానే పోటీ చేస్తుందని ఏ పార్టీతో మండలంలో పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేసారు. బిఆర్ఎస్ నాయకులు కావాలనే బీజేపీ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ప్రజలు నమ్మొద్దని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపిననేపథ్యంలో వంగాల సమ్మిరెడ్డి, బుచ్చి రెడ్డి, పలకల మంజుల కు నేటి నుంచి బీజేపీ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చర్యలు తీసుకుంటామని బీజేపీ పార్టీ జిల్లాలోని గ్రామాల్లో, వార్డుల్లో పోటీ చేస్తుందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పగడాల కళిప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆత్మకూరు మండల పంచాయతీ ఎన్నికల ఇన్చార్జి సిరంగి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పైడి, రవి, కౌన్సిల్ సభ్యులు వేణు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార మే అంబేద్కర్ కు అసలైన నివాళి పిట్ల రఘు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 69వ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మాట్లాడుతూ దళితులకు రాజాధికారం వచ్చినప్పుడే అంబేద్కర్ కి అసలైన నివాళి అని అన్నారు డాక్టర్ అంబేద్కర్ దళిత పీడిత న వర్గాల అభివృద్ధికి చేసిన కృషిని రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలను మహిళలకు ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని సమానత్వం తదితర అంశాలపై అంబేద్కర్ కృషిని కొనియాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బిట్ల శివ శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు లక్కం నాంపల్లి టేకుమల్ల రాజు బర్కుటం తిరుపతి బరిగెల సురేష్ బరిగెల శేఖర్ దోసల ఉపేందర్ బండమీది దేవయ్య రెడ్డిమల్ల రాజనర్సు సురేష్ అధికారులు పాల్గొన్నారు

## మాధవ నగర్ లో అంబేద్కర్ 79 వ వర్ధంతి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07



చెన్నరావుపేట మండలం మాధవనగర్,ఎల్లాయిగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 79వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాధవనగర్ అంబేద్కర్ సంఘం.చెన్నరావుపేట మండలం మాధవనగర్ కాలనీ కీ చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రూపిక సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 79వ వర్ధంతి సందర్భంగా మాధవనగర్ కాలనీ లో అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు యువజన నాయకులు గ్రామ పెద్దలు చిన్నలు వృద్ధులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరాధ్య దైవం అంబేద్కర్

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 07



దేశంలోని పేద,బడుగు,బలహీన వర్గాల ఆరాధ్య దైవం,అంబేద్కర్, అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి,కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందినవారన్నారు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు అంబేద్కర్ అనేక రాజ్యాంగ హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్, ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు జాలే జానకిరెడ్డి,జెడ్పి మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కరరావు,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్,కాపర్తి వెంకటాచారి, వాసుమల్లసుందర్రావు,ఉండేటి శాంతి వర్ధన్,డిష్ నాగేశ్వరరావు షేక్ చాంద్ పాషా,బావ్ సింగ్, సాంబయ్య,రత్నం,గుర్రం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.




# 'పరదా' మూవీ రివ్యూ

నటీనటులు:
అనుపమ పరమేశ్వరన్- దర్శన రాజేంద్రన్- సంగీత- రాగ్ మయూర్- రాజేంద్ర ప్రసాద్- గౌతమ్ మీనన్ తదితరులు
సంగీతం: గోపీసుందర్
ఛాయాగ్రహణం: మృదుల్ సుజిత్
కథ: పూజిత శ్రీకంటి
స్క్రీన్ ప్లే: పూజిత శ్రీకంటి- ప్రవీణ్ కాండ్రేగుల- ప్రహాస్ బొప్పుడి
నిర్మాతలు: శ్రీనివాసులు- విజయ్ డంకాడ- శ్రీధర్ మక్కువ
దర్శకత్వం: ప్రవీణ్ కాండ్రేగుల

సినిమా బండి.. శుభం.. లాంటి వైవిధ్యమైన చిన్న చిత్రాలతో ఆకట్టుకున్న యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల నుంచి వచ్చిన కొత్త చిత్రం.. పరదా. అనుపమ పరమేశ్వరన్.. దర్శన రాజేంద్రన్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

పడతి అనే గ్రామంలో ఓ వింత ఆచారం ఉంటుంది. ఆ ఊరిలో మహిళలు ఎవ్వరూ బయటి మగవారికి ముఖం చూపించకూడదు. ముఖాన్ని పరదాతో కప్పుకోవాలి. ఈ షరతును మీరితే ఊరి దేవత శాపం ఆ గ్రామం మీద పడి అనర్థాలు జరుగుతాయని భావిస్తారు. ఆ గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ఊరి కట్టుబాట్లను గౌరవిస్తూ ఎక్కడా ముఖానికి పరదా తొలగిపోకుండా జాగ్రత్త పడుతుంటుంది. ఆమె ప్రేమించిన అబ్బాయికి తన ముఖం చూపించదు. తన ముఖమూ సుబ్బలక్ష్మి చూడదు. ఆమె ఇష్టపడ్డ అబ్బాయితోనే నిశ్చితార్థానికి సిద్ధమవుతున్న సమయంలో తన ముఖచిత్రం ఒక మ్యాగజైన్లో పడడం.. అది ఊరి వాళ్లకు తెలియడంతో కలకలం రేగుతుంది. ఊరి కట్టుబాటు ప్రకారం సుబ్బలక్ష్మి ఆత్మాహుతికి పాల్పడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. మరి ఆ శిక్షను సుబ్బలక్ష్మి తప్పించుకోగలిగిందా.. అందుకోసం ఆమె ఎంత వరకు పోరాడింది.. చివరికి ఏం జరిగింది అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

అనగనగా ఒక ఊరు.. ఆ ఊర్లో ఆడవాళ్లందరూ ముఖం కనిపించకుండా పరదా వేసుకుని తిరుగుతుంటారు. పొరపాటున బయటి మగాళ్లకు ముఖం చూపిస్తే.. అనర్థం జరిగిపోతుందట. ఆ అమ్మాయిని చంపేస్తారట. ఇదేం వింత ఆచారం.. ఈ రోజుల్లో ఇలాంటి ఊరు ఎక్కడుంటుంది? అనిపిస్తుంది కదా? 'పరదా'లో ఇలా చూపించారు అంటే.. అది బహుశా కొన్ని శతాబ్దాల కిందటి కథ అయ్యుంటుందేమో.. అందులోని పాత్రలన్నీ అడవి మనుషులేమో అనుకుంటాం. కానీ ఈ కథను వర్తమానంలో జరుగుతున్నట్లే చూపించారు. మరి ఈ రోజుల్లో ఉన్న పరిస్థితులకు ఆ కాన్సెప్ట్ ఎలా సింక్ అవుతుంది? తెర మీద జరిగేది నమ్మశక్యంగా అనిపించనపుడు అందులో ఉన్న ఎమోషన్ తో కనెక్ట్ కావడం కష్టమవుతుంది. పురుషులతో సమానంగా, వాళ్లను మించి మహిళలు సాధించి చూపిస్తున్న రోజుల్లో ఉంటూ.. మహిళలను ఈ ప్రపంచం తొక్కేస్తున్నట్లు పనిగట్టుకుని ప్రతి సన్నివేశాన్నీ తీర్చిదిద్దడం 'పరదా'లో ఉన్న మరో సమస్య. ఇందులో చెప్పాలనుకున్న విషయం మంచిదే అయినా.. కాన్సెప్ట్ రొటీన్ కు కొంచెం భిన్నంగా అనిపించినా.. రియాలిటీకి కొంచెం దూరంగా సన్నివేశాలను నడిపించడం.. ఒక దశ దాటాక ప్రీచీగా తయారవడంతో 'పరదా' ప్రేక్షకులను అనుకున్నంతగా ఎంగేజ్ చేయలేకపోయింది.మంచి సందేశం ఇవ్వాలనుకున్న సినిమాలన్నీ గొప్ప సినిమాలు అయిపోవు. ఆ సందేశాన్ని ఎంత బాగా ప్రెజెంట్ చేశారు.. ప్రేక్షకులు కథతో ఎంతగా రిలేట్ అయ్యారన్న దాన్ని బట్టే ఆ సినిమా స్థాయి ఏంటన్నది నిర్ణయమవుతుంది. ఇప్పటికీ సమాజంలో పురుషాధిక్యత ఉందన్నది.. మహిళలు ఎదగడంలో కొన్ని అడ్డంకులు ఉన్నాయన్నది వాస్తవం. అదే సమయంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్లడానికి అవసరమైన అవకాశాలూ ఉన్నాయి. ఇలాంటి సానుకూల వాతావరణం ఉండగా.. వర్తమానంలో కథను నడుపుతూ మహిళలను బాధితులుగా చూపిస్తూ.. పురుషులను విలన్లుగా ప్రొజెక్ట్ చేస్తూ 'పరదా' చిత్రాన్ని నడిపించారు. సినిమా అంతా ఇలాగే వన్ సైడెడ్ గానే సాగుతుంది. ఈ విషయంలో సర్దుకోగలిగినా.. గ్రామంలో జరిగే వ్యవహారాలు మాత్రం అతిశయోక్తిలా అనిపిస్తాయి. పరదా తీస్తే ఆత్మాహుతి అంటూ మరీ విడ్డూరంగా అనిపించే పాయింటు మీద కథను నడిపించడంతో దాని తాలూకు ఎమోషన్ ప్రేక్షకులకు పట్టడం కష్టమవుతుంది. కాన్సెప్ట్ కొత్తగా ఉండడం వల్ల ప్రథమార్ధంలో కొన్ని సన్నివేశాల వరకు ప్రేక్షకుల అటెన్షన్ రాబడుతుంది 'పరదా'. కథానాయికకు ఒక ఫేమస్ ఫొటోగ్రాఫర్ వల్ల ఇబ్బంది తలెత్తుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ఒక వ్యక్తిని వెతుక్కుంటూ వెళ్లి కలవడం పెద్ద విషయమే కాదు. ఐతే దాని మీదే గంటకు పైగా స్టోరీ నడిపించాలనుకోవడం దర్శకుడు చేసిన పెద్ద రిస్క్. ఈ రిస్కుని ఛేదించడానికి అవసరమైన పకడ్బందీ కథనం ఇందులో మిస్సయింది. కొన్ని సన్నివేశాలు హృద్యంగా అనిపించినా.. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి రేకెత్తించేలా కథనం సాగకపోవడం ప్రతికూలమైంది.ఒక జర్నీలో మనిషి పరివర్తన చెందడం అనే చాలాసార్లు చూసిన పాయింట్ మీద నెమ్మదిగా కథనాన్ని నడిపించాడు దర్శకుడు. అక్కడక్కడా కొన్ని సీన్లు ఇంట్రెస్టింగ్ గా అనిపించినా.. నరేషన్లో వేగం లేకపోవడం.. కథ పెద్దగా ముందుకు కదలకపోవడం సమస్యగా మారింది. ఫస్టాఫ్ లో కథ పరంగా కొన్ని మలుపులుండడం.. సన్నివేశాల్లో కొంచెం వేగం ఉండడం వల్ల కొంత ఎంగేజ్ చేసినా.. రెండో అర్ధం మాత్రం నిరాశపరుస్తుంది. 'పరదా' క్లైమాక్స్ ఏంటన్నది చాలా ముందుగానే ఒక అంచనా వచ్చేసేలా ద్వితీయార్ధంలో కథనం నడుస్తుంది. ముగింపు సన్నివేశాలు అంచనాలకు తగ్గట్లే సాగినప్పటికీ హృద్యంగా అనిపిస్తాయి. కానీ ఓవరాల్ గా సినిమా మీద అభిప్రాయం మారిపోదు. కాన్సెప్ట్ కొత్తగా ఉంటే సరిపోదు.. అది ప్రేక్షకులు రిలేట్ చేసుకునేలా ఉండాలి. బిలీవబిలిటీ అనేది కూడా చ్చాలా కీలకం. అది లేకపోవడం వల్ల 'పరదా'కు . సందేశాన్ని సుగర్ కోటెడ్ గా ఇస్తే బాగుండేది కానీ.. మొదట్నుంచి చివరి వరకు ఏదో పాఠం చెబుతున్నట్లుగా సన్నివేశాలను తీర్చిదిద్దారు. మహిళల సమస్యలు.. వారి సాధికారత మీద తీసుకున్న క్లాస్ ఓవర్ డోస్ అయిపోయి సినిమా ప్రీచీగా తయారైంది.




## నటీనటులు:

'పరదా'లో పెర్ఫామెన్సుల పరంగా ఏమీ లోటు లేదు. అనుపమ పరమేశ్వరన్ సుబ్బలక్ష్మి పాత్రను ఎంతో ఇష్టపడి.. ఓన్ చేసుకుని చేసిందని అడుగడుగునా తెలుస్తుంటుంది. ఆ పాత్ర కోసం ఆమె పూర్తిగా అవతారం మార్చుకుని.. చక్కగా హావభావాలు పలికిస్తూ ఆకట్టుకుంది. చాలా త్వరగా అనుపమను మరిచిపోయి సుబ్బుతో కనెక్ట్ అయిపోతాం. తీవ్ర మనోవేదన అనుభవించే సన్నివేశాల్లో అనుపమ నటన కట్టిపడేస్తుంది. టాలెంటెడ్ మలయాళ నటి దర్శన రాజేంద్రన్ కీలక పాత్రలో రాణించింది. కొన్ని సన్నివేశాల్లో తన ప్రత్యేకతను చాటుకుంది. ఐతే ఆ పాత్ర ఇంకా బలంగా ఉండాల్సిందనిపిస్తుంది. రత్నం పాత్రలో సంగీత కూడా ఆకట్టుకుంది. ఆ క్యారెక్టర్ కు ఆమె ఒక నిండుదనం తెచ్చింది. హీరోయిన్ తండ్రి పాత్రలో బలగం నటుడు.. ఆమె ప్రేమికుడిగా రాగ్ మయూర్ కూడా బాగా చేశారు. క్యామియో రోల్ లో గౌతమ్ మీనన్ మాత్రం పెద్దగా ఇంపాక్ట్ వేయలేకపోయాడు.

## సాంకేతిక వర్గం:

టెక్నికల్ గా 'పరదా'లో మంచి ప్రమాణాలు కనిపిస్తాయి. గోపీసుందర్ మంచి పాటలు.. నేపథ్య సంగీతంతో సినిమాకు బలమయ్యాడు. మృదుల్ ఛాయాగ్రహణం కూడా బాగుంది. చిన్న బడ్జెట్ సినిమా అయినా విజువల్స్ బాగున్నాయి. ప్రొడక్షన్లో క్వాలిటీ కనిపిస్తుంది. పూజిత శ్రీకంటి.. ప్రహాస్ బొప్పుడిలతో కలిసి ప్రవీణ్ కాండ్రేగుల రాసిన స్క్రిప్టులో విషయం ఉంది. కానీ ఈ కథకు వర్తమాన నేపథ్యాన్ని తీసుకోవడం మైనస్ అయింది. వెనుకటి కాలం కథగా.. నాగరికతకు దూరంగా ఉన్న ప్రపంచంలో దీన్ని ప్రెజెంట్ చేసి ఉంటే ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతి కలిగేదేమో. వెరైటీ కాన్సెప్ట్ తీసుకున్నా.. ట్రీట్మెంట్ విషయంలో రొటీన్ టెంప్లేట్ ఫాలో అయిపోవడంతో 'పరదా' ఎఫెక్టివ్ గా తయారు కాలేకపోయింది.

**చివరగా: పరదా.. మంచి కాన్సెప్టే కానీ**

**రేటింగ్- 2.25/5**



# సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. ! కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్థవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. వీడియో వైరల్ సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మాండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబంధించిన అప్డేట్ బయటకు వస్తుంది. సమంత తెలుగు సినిమాలు చేయకపోవడంతో ఆమె తెలుగు ఫ్యాన్స్ కాస్త అప్సెట్ లో ఉన్నా కూడా అమ్మడు బాలీవుడ్ లో చేస్తున్న సినిమాల పట్ల సంతృప్తిగా ఉన్నారు.

# మనిషిని పంపి మరీ తీసుకెళ్లారు - చంద్రబోస్



చంద్రబోస్.. ఆయన అక్షరాలు తెలుగు పాటకు జరిగే పట్టాభిషేకాలు.. కొన్ని వేల ట్యూన్లకు తన అక్షరాలతో ప్రాణం పోసిన ఆయన మొదటిగా తాజ్ మహల్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. చంద్రబోస్ కెరీర్ లో డైరెక్టర్ రాఘవేంద్రరావుది చాలా ప్రత్యేక స్థానం. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో తెరకెక్కిన సినిమాల్లో పలు పాటలకు చంద్రబోస్ లిరిక్స్ అందించారు. మనిషిని పంపి మరీ తీసుకెళ్లారు తాజ్మహల్ సినిమాలో పాట రాశాక తాను ఇంజనీరింగ్ చేస్తూ కూకట్పల్లిలో ఒక ఇంట్లోని నాలుగో ఫ్లోరులో ఉండేవాడినని, ఒకరోజు నేల మీద చాప వేసుకుని నిక్కరుతో పడుకుని ఉన్న టైమ్ లో తన వద్దకు ఓ మనిషి వచ్చి మా బాబాయి మిమ్మల్ని తీసుకురమ్మంటున్నారని అన్నారని, ఎవరని అడిగితే అప్పుడు రాఘవేంద్ర రావు గారు పేరు చెప్పడంతో తాను ఒక్కసారిగా షాకయ్యానని చెప్పారు చంద్రబోస్. అదే ఆయనతో మొదటి పరిచయం రాఘవేంద్ర రావు గారు లాంటి మనిషి నా కోసం మనిషిని పంపడమేంటని ఆశ్చర్యపోయానని, పదండి వెళ్దాం అంటే కింద వరకు వెళ్లి ఎస్టీడీ బూత్ లో ఆయనతో ఫోన్ మాట్లాడానని, వెంటనే తిరుపతికి రమ్మంటే ట్రైన్ లో తిరుపతికి వెళ్లి భీమాస్ హోటల్ లో ఆయన్ను కలిశానని, ఆ టైమ్ లో రాఘవేంద్ర రావు గారితో పాటూ కీరవాణి గారు కూడా అక్కడే ఉన్నారని, కీరవాణి గారు అప్పుడు మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ సాంగ్ ను కంపోజ్ చేస్తున్నారని చంద్రబోస్ తెలిపారు. ఆ మాటతో షాకయ్యా అలా రాఘవేంద్రరావు గారితో మొదలైన తన జర్నీలో ఇద్దరి కాంబినేషన్ లో పలు పాటలు వచ్చాక ఒకసారి ఆయన ఫోన్ చేసి రమ్మంటే వెళ్లానని, వెళ్లగానే తనకు ఒక క్యాసెట్ ఇచ్చి వినమని చెప్పారని, విని చాలా అద్భుతంగా ఉన్నాయని చెప్పానని, అప్పుడాయన రామదాసు సినిమా చేస్తున్నారని చెప్పారు చంద్రబోస్. సాంగ్స్ అన్నీ విన్నావు కదా, అందులో ప్రతీ పాటలో రామ రామ అని ఉంటుంది, ఇప్పుడు నువ్వు కూడా అలానే ఒక పాట రాయాలి అని చెప్పడంతో సరే అన్నానని, అయితే అసలైన ట్విస్టు ఇక్కడే ఉందని, నువ్వు రాయాల్సింది శోభనం సమయంలో వచ్చే పాట అని చెప్పడంతో షాకయ్యానని ఆ తర్వాత షాక్ నుంచి తేరుకుని పాటను రాసినట్టు చంద్రబోస్ తెలిపారు. తనకు చాలా సవాలుగా అనిపించిన పాట అదేనని చంద్రబోస్ చెప్పారు.

# బికినీలో గత్తర లేపుతున్న హీరోయిన్..ఆ లుక్ ఏంటి గురూ!



ఈ మధ్యకాలంలో హీరోయిన్ ల హాట్ అందాలకు అవధులు లేకుండా పోతున్నాయి. వారి లోలోపలి అందాలను బట్టలతో కప్పి ఉంచకుండా.. అందాల అడ్డుగోడలు తొలగిస్తున్నారు.. కొంతమంది హీరోయిన్లు అవకాశాల కోసం ఈ పని చేస్తుంటే.. మరి కొంత మంది హీరోయిన్లు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ని పెంచుకునే పనిలో ఇలాంటి పొట్టి పొట్టి బట్టలు వేస్తూ ఉంటారు. అయితే తాజాగా ఓ బ్యూటీ తన అందానికి ఉన్న అడ్డుగోడలన్నీ తొలగించి బికినీ ఫొటోస్ తో కుర్రాళ్లకు సెగలు పుట్టిస్తోంది. మరి ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు..? ఈ బికినీ ఫోటో స్టోరీ ఏంటి ? అనేది ఇప్పుడు తెలుసుకుందాం..హీరోయిన్ వేదిక.. ఈ పేరు అంత పాపులర్ కాకపోయినప్పటికి.. ఈ హీరోయిన్ ని చూస్తే మాత్రం అందరికీ తెలిసిన హీరోయిన్ అనిపిస్తుంది. రాఘవ లారెన్స్ నటించిన కాంచన 3, ముని వంటి సినిమాల్లో నటించిన హీరోయిన్ అంటే వెంటనే గుర్తు పట్టేస్తారు. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ సినిమాల కంటే ఎక్కువగా తన హాట్ ఫోటోలతోనే ఫేమస్ అవుతోంది. సోషల్ మీడియాలో వేదిక ఇంస్టాగ్రామ్ ఓపెన్ చేస్తే చాలు.. ఆమె హాట్ ఫోటోలు నెట్టింట్లో దర్శనమిస్తాయి. వీటిని చూస్తే వేదిక ఎప్పుడు అభిమానులను ఆకర్షించే పనిలోనే ఉంటుంది అని అనక మానరు.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా ఆరెంజ్ కలర్ బికినీలో చాలా హాట్ గా ఉన్న ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఆరెంజ్, పింక్ కలర్ కాంబినేషన్ లో ఉన్న బికినీ ధరించి సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. వేదిక హాట్ ఫోటోలు చూసిన చాలామంది నెటిజన్లు పలు రకాల కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం వేదిక బికినీ ఫొటోస్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అలా బికినీలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిన వేదిక అభిమానులను, దర్శక నిర్మాతలను ఆకర్షించడమే పనిగా పెట్టుకుంది కావచ్చు అంటున్నారు ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com